Reg. No. 1118. 31) 5'34 విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 11-8-43 No. 111

రెండాజోకు రెండు మైళ్లలో అమెరికను సేనలు

లండను, ఆగస్టు 10:—

నెసోరోనుంచి బయలుదేరిన అమెరికను సేనలు రెండాజోకు రెండు మైళ్ల దూరంలో ఉన్నట్టు ఉత్తరాఫ్రికానుంది మిత్రకార్యాలయంవారు ప్రకటించారు. రెండాజోప్రాంతంలో శత్రువులు మొండిగా ప్రతిఘటిస్తున్నారు. పగలంతా పోరాటం, రాత్రిళ్లు తిరోగమనం ఇదీ జర్మను లవలంబిస్తున్న పద్ధతి.

యుద్ధరంగ మంతటాకూడా మిత్రసేనలు క్రమంగా పురోగమనం సాగించుచున్నవి. విపరీతమైన శిథిలభాగాలు సమముకాని భూభాగము రోడ్లు సరిలేకపోవటంవల్ల గమనం ఒకింత మందగించింది. మిత్రసేనల గమనాన్ని నిరోధించటానికి ఆలస్యం చెయ్యటానికి శత్రుసేన శాయశక్తులా తంటాలు పడుతోంది. అమ్మమసేన ముందంజవేసి ఎట్నాను చుట్టవేస్తోంది. రెండాజోకు 9 మైళ్ల దూరమునవున్న బ్రాంటె మిత్రుపక్షమైంది. సర్వమసేన మురాలో సేనలతో కలసి తూర్పుదిశకు తోసుకుపోతోంది. వన్న శత్రుసేన వెనుకభాగాన దిగిన మనసేనకు పోరాటం సంఘటిల్లింది. అనుదినమూ శత్రువులస్థితి క్లిష్టమౌతూన్నా వారు నిస్పృహతో పోరాడుతున్నారు.

ప్రతిగజానికి ఆటంకం

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

జర్మనులు చాలా మొంకతిరుగుడుమార్గాల వెంట వెనుకంజవేస్తున్నారు. ఆదారిలో ప్రతిగజానికి ప్రతిశిఖరానికి మందుగనివేసి, ఇతరవిధాలా ఆటంకాలు పెడుతున్నారు. వాటిని డైనమైటుపెట్టి కొట్టి ముందుకు పోవలసివస్తోంది. అందువల్ల పురోగమనం మెల్లగా జరుగుతూన్నా ఖండితంగానే జరుగుతోంది.

రెండాజోప్రాంతాన పోరాటం

రెండాజో ప్రాంతాన శత్రుప్రతిఘటన మొండికేసింది. అయినా తీరప్రాంతాన్నుంచి చల్లగా త్వరగా జారటానికి జర్మను సేన ప్రయత్నిస్తోంది. అసిలేకు ఉత్తరాన ఉన్న ఒక నదిదగ్గర ఒక వ్యూహంలో జర్మన్లు నిలచి పోరుచున్నారు. పగలల్లానిలచి పోరాటం, రాత్రితిరోగమించటం ఇదీ ఈ రంగాన జర్మను పోరాటవిశేషం. మనసేన వాళ్లను బాగా బాధించి క్రమంగా హెచ్చునష్టం లేకుండా పురోగమిస్తోంది.

విమానదాడులు

రాయిటర్సువిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు శత్రువు ఏమార్గాన తప్పకుంటాడని ఊహించబడిందో ఆమార్గాలన్నీ మన విమానాలచే దినమంతా ఛేదించబడుతున్నది. సిసిలీ ఈశాన్యభాగాన, ఇటలీ భూభాగాన దెబ్బలు బాగా పడుతున్నయ్. మిలాజోవద్ద ఆరుజాబులు ముంచబడెను. రండాజోవద్ద 16 మోటారు ట్రక్కులు నాశన మొనర్చబడినవి. 22 చెడరగొట్టబడెను. ఇటలీలో కెంజారో ఆంగిటోలావద్ద రైల్వే వంతెనలపై మూడవదఫా విమానదాడి జరిగెను. ఆసిలెని తూర్పుతీరాన భూసేనలకు తోడు యుద్ధనౌకలు తోడ్పడుచున్నవి.

7 వ తేదీ రాత్రి టెరైనావద్ద శత్రుసేన పృష్ఠభాగాన అమెరికను సేనలు దిగగలిగినది. టెరైనావా ఆల్గాండో అగ్రానికి వైరృతిదిశన అయిదుమైళ్లదూరాన ఉన్నది.

ఖైదియైన జర్మనుల సంఖ్య

సిసిలీలో ఇంతవరకు ఎంతమంది జర్మనులు ఖైదీలుగా పట్టుపడినారో తెలియదు. అయినా ఆ సంఖ్య చాలాస్వల్పమని ఎంచబడుతోంది. 14 వ జర్మనుసేన జనరల్ స్టాంపెల్ సేనాధిపత్యాన సిసిలీలో పోరాడుతోంది. ఇందు చాలాభాగం ఎంతమాత్రం చెక్కుచెదరలేదు. అందువల్ల ఖైదీలుగ పట్టుపడకుండా జర్మనులు ఎట్లా తప్పించుకుంటారో తెలుస్తోంది. ఒక్కసిసిలీలోనే గాక ఇటలీ సంరంభం జరిపిన న్నిచోట్ల జర్మనుల ధోరణి ఇల్లానేవుంది. ఇటలీ సేనలను ఫిరంగులకు ఎరగాపెట్టటం, జర్మనులు తాము తప్పించుకోవటం ఇది మొదటినుంచి జర్మనులు అవిసి అట.

నేటి భారత ప్రభుత్వం నియంతృత్వమే

న్యూస్ క్రానికల్ పత్రిక వ్యాఖ్య

లండను, ఆగస్టు 10:—

కేంద్రశాసనసభల సంయుక్త సమావేశములో భారత రాజప్రతినిధి గావించిన యుపన్యాసముపై న్యూస్ క్రానికల్ పత్రిక ఇటుల వ్రాయుచున్నది:—

"భారతదేశ పరిస్థితులతో పరిచయము లేనివాడా ప్రసంగమునుదూచిన భారతీయులకు తమ భవిష్యత్తులో ఆసక్తిలేదనియు, ప్రభుత్వమువారు వెనుకనుంచి పొడుచుచుండవలెను గాబోలునని యు పొడగట్టును. భారతదేశంలో ప్రబలమైన పలుకుబడిగల గాంధీజీ ఆదిగాగల నాయకులను 12 మాసములుగా ప్రభుత్వము ఖైదులోనుంచిరి. ఆయన ప్రవేశపఱచిన లిస్లిత్గో ప్రభువు తేలేడు. భారతనాయకు లందరుకలసి ప్రయత్నముచేయుమాట అట్లుండ, మిత్రులతోగాని ఇతర పార్టీనాయకులతోగాని వారు జాబులు వ్రాయుటకైన వీలులేదు. అందువల్ల లిన్‌లిత్‌గో ప్రభువు అన్నిపార్టీలవారు కలసి రావలెనని గావించిన విన్నపము అర్థశూన్యమైనది.

గాంధీజీగాని కాంగ్రెసుగాని దేశములో లేదన్నట్లూ ప్రతిష్టంభన పరిష్కారం గానట్లూ నటించటం నిజపరిస్థితులను చూడ నిచ్ఛగించకకండ్లు మూసుకున్నట్లే కదా! ప్రభుత్వం నూతన విధానాన్ని అనుసరించకపోతే యుద్ధానంతర భారతవర్షాన్ని గూర్చి తీవ్రమైన శంకలు పొడమక తప్పవు. మనచక్కగా సురక్షితంగా కూర్చున్నామనుకొనాడు. ఇవాళగానీండి- రేపుగానీండి- భారతదేశంలోని రాజకీయపరిస్థితి విప్లవరూపంగా పరిణమించినపుడు దానికి మనపే కారకులమౌతాం. మనం యెంతకాదన్నా ఇప్పుడు కొంచె మించుమించు భారతప్రభుత్వం నియంతృత్వప్రభుత్వ మనటానికి సందేహంలేదు.

భారతదేశ ఇంగితాన్నెరింగిన వైస్రాయ్ వేవెల్ ఇట్టివైఖరిలో అంతర్గతమైన ఉపద్రవాలను గుర్తించలేకపోడు. నూత్నవిధానావలంబనకు అతడు సాహసింపవచ్చును అయితే అందుకు బ్రిటను మంత్రివర్గం సుముఖంగా ఉండవలెను గదా. ఇప్పుడు మనం అవలంబించు నూత్న ఆరంభము పైనే భారత భావిసౌభాగ్యము శాంతి ఆధారపడియుండును.

ఆరోసారి చర్చిల్ రూజ్వెల్టు సమావేశం

జర్మనీపై కడదెబ్బ తీయుటకు ఆలోచన

రష్యా ప్రతినిధులెవ్వరూ చర్చలలో పాల్గొనరు

కనడాకు చర్చిల్ మంత్రి రాక

క్విబెక్, ఆగస్టు 10:—

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు ఉత్తర అమెరికాలో కనడాలో క్విబెక్ నగరమునకు వచ్చిరి. కనడాప్రధాని యగు మెకెన్జీకింగుగారితో ముఖ్యయుద్ధవిషయములను పరించి మాట్లాడిరి. కనడాప్రభుత్వ మీ విషయములను వెల్లడించుచు ఒకప్రకటన చేసెను. మెకెన్జీకింగుగారితో సంభాషణలు ముగిసినతర్వాత చర్చిలుగారు అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులను రూజ్వెల్టుగారితో ముచ్చటింతురని ఆ ప్రకటన తెలుపుచున్నది.

చర్చిలు-రూజ్వెల్టు సమావేశం ఆరవది

ఇప్పుడు జరుగనున్న చర్చిలు-రూజ్వెల్టు సమావేశము ఆరవది. 1941 ఆగస్టులో ప్రిన్సుఆఫ్‌వేల్సు అను యుద్ధనౌకలో మొట్టమొదటిసారి వారిరువురు సమావేశమై అట్లాంటిక్ ఛార్టరును తయారుచేసిరి. 1941 డిసెంబరులో పెర్ల్‌రేవు సంఘటన జరుగగానే రెండవసారి సమావేశమైరి. 1942 జూనులో వాషింగ్టనులో నావల సప్లయికి సంబంధించిన విషయములను చర్చించిరి. నాల్గవసమావేశంకసాబ్లాంకాలో. ఆక్సిసు దేశములు దేహరక్షగా శరణువేడిన తప్ప యుద్ధము నాలించుటలేదని కసాబ్లాంకా నుంచి ప్రకటన వెలువడెను. ఆ తర్వాత 1943 లో వేవెలుగారితో కలసి చర్చిలుగారు రూజ్వెల్టుగారిని చూచిరి. వైరృతి పసిఫికులో ఇప్పుడు మిత్రమండలి సాగించుచున్న యుద్ధవిధాన మక్కడే నిర్ణయమయ్యెను.

లండనులో ఊహలు

లండను, ఆగస్టు 11:—

యూరోపు పరిస్థితులలో, ముసోలినీ పతనము మొదలగు మార్పులు అనకొన నంతశీఘ్రముగా వచ్చుట చేత, కర్తవ్యమును చర్యా విధానమును ఆలోచించుటకు గాను చర్చిలు రూజ్వెల్టుగార్లు ముఖాముఖి సంభాషించుట అవసర మయ్యెనని లండనులో ప్రాదున వెలువడు పత్రికలకు వ్రాసిన విలేఖరు లందరు అభిప్రాయపడిరి.

రూజ్వెల్టుగారి ప్రకటన

నాషింగటను, ఆగస్టు 10:—

చర్చిలు ఆగమనవార్తను కనడాప్రధాని టెలిఫోనుద్వారా తమకు తెలియజేసెనని ఏరిగించుచు పత్రికావిలేఖరుల సమావేశంలో రూజ్వెల్టుగారిట్లు చెప్పిరి.—

"చర్చిలుగారిని నేను కలసికొందును. ఎచ్చటనో, చెప్పజాలను. బ్రిటను దేశపు ప్రధాన సైనికాధికారులను మా దేశపు సైనికాధికారులను కలసి సమావేశమయ్యెదరు.

సైనికాధికారులతో రూజ్వెల్టు సంప్రదింపులు

అమెరికా సంయుక్తరాష్ట్రములలో సైనికదళ నౌకాదళ విమానదళ సర్వాధిపతులను మార్షల్, కింగు, ఆర్నాల్డు నాగ్లను నౌకాదళ ప్రధానాధికారియగు లీహీగారిని పిలిపించి రూజ్వెల్టుగారు నేను మాట్లాడిరి. యూరోపు రాజకీయము లామూలాగ్రముగా తెలిసిన మేధావంతులను రావించి వారి అభిప్రాయము కూడ కనుగొనిరి. ఇతర దేశములతో రాయబారులద్వారా ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నారము మీకు ఇందు కల్ల బల మేర్పడెను.

చర్చిలు-రూజ్వెల్టు సమావేశము జరుగునని రష్యా రేడియో వార్తాప్రసారణసమయమున తెలియజేసెను.

రష్యా పాల్గొనుటలేదు

రష్యాతరఫున చర్చిలలో ఎవ్వరును పాల్గొనుటలేదు. రష్యాతరఫున స్టాలిను గారి ప్రతినిధులు వచ్చియుండిన చర్చిలుగారు చాలా సంతోషించి యుండెడివారే. ప్రస్తుతము మాత్రము బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములే యుద్ధవ్యవహారములను గురించి సంప్రతింపుల జరుపును."

చర్చిలుగారిని కలసికొనుటకు రూజ్వెల్టుగారు కనడాపోయిరను ఊహకు తగినంత ఆధారములేదు. మొన్ననే వారు కనడా పోయివచ్చిరి. అచ్చట చర్చిలుగారితో సంభాషింప దలచియుండినచో, అక్కడనే ఉండిపోయుదివారు.

చర్చిలుగారితో వచ్చినవారు

బ్రిటిషు సైనిక నౌకాదళ విమానదళ ప్రధానాధికారులను సర్ అలెగ్జాండరు హ్యాలైసు పోర్టల్ గార్లును, హాంటు బాటిక్ హేస్టింగ్సు ఇస్మేగార్లును చర్చిలుగారితో సహా కనడావచ్చినట్లు కనడా ప్రభుత్వప్రకటనలో కలదు.

చర్చిలు రూజ్వెల్టు సమావేశమునకు ప్రపంచ విఖ్యాతిబడసిన ఇతర దేశముల ప్రముఖులు పాల్గొందురనియు వారిలో రష్యాప్రధాని స్టాలినుగారొకరనియు పేర్కొనదంతులు వ్యాపించెనుగాని రూజ్వెల్టుగారి ప్రకటనమూలంగా ఈ వదంతుల కాధారము లేదని వెల్లడియయ్యెను.

చర్చజరుగు అంశములు

ఇటలీలో ముసోలినీ పతనము, ముసోలినీ పతనమువల్ల జర్మనీ ఆంతరంగిక పరిస్థితులలోను బాల్కను దేశములలోను కలుగగల మార్పులు, వీటినిబట్టి జర్మనీని శీఘ్రముగా అణచివేయుటకు ఏవిధముగా చర్చజరిపి బాగుండును అనుఅంశము చర్చిలు-రూజ్వెల్టు సమావేశంలో ముఖ్యముగా చర్చకురాగలవు

జర్మనీ ఇటలీల పైపునచేరిన చిన్నదేశములను బల్గేరియా, రుమేనియా, హంగేరీ మొదలగు బాల్కను దేశములకు ఇటలీకి పంపిన శ్రీముఖమురంటి శ్రీముఖమును పంపుటకు ఈ సమావేశములో నిర్ణయము కావచ్చును. తటస్థముగా నుండియు అక్సిసు దేశాలపట్ల అభిమానము కనబరచు దేశముల పట్ల మిత్రమండలి ఇదివరకువలె కాక ఇకముందు కఠినముగా ప్రవర్తించుటకు ఈ సమావేశంలో నిశ్చయము కావచ్చును.

చర్చిలుగారు కొన్నాళ్లక్రిందట పార్లమెంటులో ప్రసంగించుచు ఆరురాలుకాలంలోగా మధ్యధరాప్రాంతంలోను ఇతరచోట్లను యుద్ధము బయలుదేరదీసెదమని చెప్పియుండిరి. మధ్యధరా ప్రాంతమున సిసిలీలో ఘోరయుద్ధము కొనసాగుచున్నది. "ఇతరచోట్ల" అని చర్చిలుగారు చెప్పిన మాట కూడ సార్థకమనుటకు తగిన యుద్ధకార్యక్రమమును చర్చిలు రూజ్వెల్టుగార్లు ఇప్పుడు తయారు చేయవచ్చును.

బ్రిటనులో అపారమగు సైన్యం

యూరోపుపై దండెత్తుటకుగాను బ్రిటనులో కనడా అమెరికా సంయుక్తరాష్ట్రముల సేనలు కొల్లలుగానున్నవి. ఇవి సుశిక్షితమైనవి. ఈ మధ్య ఈ దేశముల సేనలు నిరివి గా బ్రిటనువచ్చిచేరెను. బ్రిటనులో అమెరికను విమానదళము కావలసినంతగా ఉన్నది. మొత్తముగా చాలా విమానాశ్రయములు నిర్మితములయ్యెను. రైళ్లు విశేషంగా సైనికులతోనే నిండియున్నవి. అమెరికను సైనిక శిబిరములు కిక్కిరిసియుండుటవలె అన్నిచోట్ల వెలసియున్నవి. వేల్సులోవలెనే బ్రిటనులో ఇతరభాగములలోను కట్టడములు మొదలగునవి సైనికుల నివాసమునకు గాను ప్రజలదగ్గరనుండి తీసికొనవచ్చును.

జర్మనీపై దెబ్బకొట్టుట నిశ్చయము

రష్యా ఈ సమయమున రెండవరంగపు కోరికను మరల వెలిబుచ్చెను. రష్యాలో పోరుచున్న జర్మను సేనలలో కొన్నింటిని యూరోపులో ఇతరచోట్లకు వచ్చునట్లుగా బ్రిటను అమెరికాలు దండయాత్ర గావించవలెనని రష్యాఅభిప్రాయము. బ్రిటనులోగల మిత్రసేనా సముదాయములు యూరోపుపై ఆవిధంగా దండెత్తుటకు సమర్థమై యున్నవనుటకు సందేహము లేదు.

జర్మనీపని చాలా త్వరగానే తీరునని కనడా ప్రభుత్వాధికారి ఒకడు గట్టిగా చెప్పెను. అందుకు సంబంధించిన యుద్ధతంత్రమే ప్రస్తుతము జరుగు సంభాషణలలో ప్రాముఖ్యము వహించుచున్నది.

జపానుమీదకు మరువలేదు

జర్మనీ ఓడిపోవరకు జపానును విచ్చలవిడిగా నుండనియ్యరనియు జపానుపై దెబ్బకొట్టువిధముగూడ చర్చిలు రూజ్వెల్టు కింగుగార్లు జాగ్రత్తగా నిర్ధారింతురనియు అ కనడా ప్రభుత్వాధికారి యెరిగించెను.

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వృత్తాంతము. "రష్యాప్రధాని స్టాలిను యుద్ధవ్యవహారములలో మునిగియుండుటయే ఈ సమావేశములో పాల్గొనజాలక పోవుటకు కారణమని అనుకొనవలసి వచ్చుచున్నది. చర్చిలు రూజ్వెల్టుగార్లు మూడు అంశములను గురించి తీర్మానమునకు రాగలరని లండనులో తలచుచున్నారు. ఈ మూడంశము లేవనగా యూరోపుపై దండెత్తి రష్యాకు వత్తిడి తగ్గించుట, ఇటలీ యుద్ధము విరమించుకొని బ్రిటను రష్యా అమెరికా సంయుక్తరాష్ట్రముల కనకూలముగు మరతులకు లొంగునట్లు చేయుటకు పైనికముగాను రాజకీయముగాను కూడ చర్య జరుపుట, అతి శీఘ్రముగా జర్మనీ కాళ్లబేరమునకు వచ్చునట్లు చేయుట.

కనడాప్రభుత్వ ప్రకటన

కనడాప్రభుత్వ ప్రకటన:

"నిన్న సాయంత్రం కనడా బ్రిటను ప్రధానులు అంతర్జాతీయ పరిస్థితులను గురించి ముచ్చటించిరి. కనడావచ్చుట తటస్థమైనందుకు చర్చిలుగారు అపారమగు సంతోషము వెల్లడించి సిసిలీలో కనడాసైనికులు చూపుచున్న పరాక్రమమును ప్రస్తుతించిరి

ఈ సమావేశము జరుగునపుడు ఎవ్వరు లోపలకు పోకుండ చుట్టు పహారా యుండెను."

చర్చిలుగారి రాకకు క్విబెక్ నగరములో కలిగిన ఉత్సాహాతిశయము వర్ణింపనలవికాదు. వివిధ దేశముల పత్రికల విలేఖరులు వార్తలకొరకు కాచుకొనియున్నారు.

ఆహార సమస్యను గూర్చి ప్రభుత్వసభ్యుల సంజాయిషీ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

అధికారేతర సభ్యుల విమర్శలకు సర్ఎడ్వర్డు బెంథాలు, నర అజిజుల్ హకుగార్ల సమాధానాలతో కేంద్రశాసన సభయందు ఆహార సమస్యపైన వర్ష ఖిన్నటితో ముగిసినది. వర్షప్రారంభమైనతోడనే యుద్ధరవాణాశాఖా సభ్యుడు సర్ బెంథాలుగారు రవాణా సమస్యలను గురించి ఇట్లు చెప్పిరి:—

ఆహారశాఖకు ప్రత్యేక సభ్యుడు

—(:)—

సర్ శ్రీవాస్తవగారి నియామకము

ఢిల్లీ, ఆగస్టు 10:—

గవర్నరుజనరలు అధికారంకిందవున్న శాఖల విభజనమునుగురించి గవర్నరుజనరలు కిన్నీ కార్యసంఘసభ్యులకున్ను కొన్నిరోజులనుంచి ఆలోచనలు జరుగుతున్నాయి. దీనినిగురించి యిండియా ప్రభుత్వంవారి వాళ్ళీలాగు వక్రప్రకటనచేశారు. ఇప్పుడు ఆహారము పరిశ్రమలు సివిలుసప్లయిలు వాణిజ్యము యీ నాలుగుశాఖల బాధ్యతను సర్ అజీజులుహక్కుగారొక్కరే వహిస్తున్నారు ఇప్పుడు ఆహారపదార్థాలశాఖకు యెక్కువ ప్రాముఖ్యత యేర్పడింది. ఈశాఖకు సంబంధించిన బాధ్యత రోజురోజుకు చాలా అధికంకూడా అవుతున్నది గనుక ఈశాఖను మరి వకరికి వశపరచవలెనని గవర్నరు జనరలు యిప్పుడు నిర్ణయించాడు. ఈ శాఖాధికారమును వహించవలెనని సర్ జె. పి. శ్రీవత్సవగారిని కోరాడు. ఇందుకు శ్రీవత్సవగారు అంగీకరించారు. రేపు 11 వ తేదీని శ్రీవత్సవగారు ఆహారపదార్థాల శాఖాధికారమును వహిస్తారు.

సమయం వచ్చినపుడు టర్కీ యుద్ధంలో చేరును

ప్రఖ్యాత టర్కీపత్రికా సంపాదకుని అభిప్రాయం

ఇస్తాన్బుల్, ఆగస్టు 10:—

టర్కీయొక్క ప్రఖ్యాత పత్రికా సంపాదకుడు యం. హుసేను యాల్చినుగారు వతన్ అను పత్రికలో ఒక వ్యాసమున యిట్లు అభిప్రాయం తెలిపియున్నారు.

బ్రిటను ఒడంబడిక అనుసరించి ఉపకారము చేయవలసిన అవసరము ఏర్పడియే యుద్ధంలో చేరవలసివచ్చినయెడల అపుడు మేము యుద్ధంలో చేరెదము. మధ్యధరా సముద్రమున కొన్నిపరిస్థితులు ఏర్పడిట్టయితే అట్టి సమయమున టర్కీ బ్రిటను తరఫున యుద్ధమున చేరగలదని టర్కీ వాగ్దానము చేసినట్లు యం యాల్చిన్ గారు తెలిపిరి. అట్టి పరిస్థితులు యింకా చేకూరలేదు. ఒడంబడిక పరతులనుసరించి మేము యుద్ధంలో చేరవలసినట్టయితే అపుడు మాకు ఎవరి ప్రోత్సాహము కావలసియుండదు.

యుద్ధము ముగిసేవరకు టర్కీ తటస్థముగానే యుండునని పలుకుబడిగల అంకు అను ఇస్తాన్బుల్ పత్రిక అంతకుపూర్వం గావించిన ప్రకటన సరికాదని యీ వ్యాసము తెలిపెను.

ఆహారసమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

ఆహారస్థితి విషయమై నేడు భారతశాసనసభలో మరల చర్చ ప్రారంభముకాగానే సర్ ఎడ్వర్డు బెంథాల్‌గారు ఆహారధాన్యముల రవాణాకు సంబంధించిన సమస్యలను వివరించుచు యిట్లు చెప్పెను:—

సమర్థతతో వ్యవహారము నిర్వహించుచో దేశమునందు లోటులేకుండ చేయవచ్చునని జోషీగారు నిన్న చెప్పినమాట యెంతయు సమంజసముగానున్నది. రోజులు చర్చించుటవల్ల ఆహారసమస్య పరిష్కారము కాదు. మిగులు ప్రాంతములనుండి లోటుప్రాంతములకు ఆహారధాన్యములు పంపుటకు 7, 8 వారములలో చర్య కైకొనుటో సమస్య పరిష్కారమగును. ఇందుకుగాను యిటీవల ఐదు సంస్థలపనిని సమన్వయముచేయు ప్రయత్నము కొంతవరకు సాగెను. ఈ శాఖ లేకనగా ఆహారశాఖ, ఇండియా ప్రభుత్వము, మిగులు రాష్ట్రముల ప్రభుత్వములు, ధాన్యము తెప్పించుకొను రాష్ట్రములు, యుద్ధరవాణాశాఖలో నుండే వస్తువులకు అభిమానము చూపవలెనో నిర్ణయించుటకోర్పరుపబడినసంస్థ, రైల్వేలు. ఈ సంస్థలు కలిసి పనిచేయుటవలన బొంబాయిలో ఆయుధసముల క్రిందట చాలా విషమముగా నున్న స్థితిగతులు తొలగినవి. కేంద్ర ప్రభుత్వము వారును రాష్ట్రీయ ప్రభుత్వములును కలిసి పనిచేయుటవల్ల స్పెషల్ ట్రైయినుల నేర్పాటు చేయ వీలయ్యెను. రేషనింగు ప్రవేశపెట్టబడెను. గోధుమలు, ఇతర ఆహారధాన్యములు బొంబాయిలో నిప్పుడు సమృద్ధిగా నున్నవి. ఇప్పుడు ఆదుర్దా యేమియులేదు.

బెంగాలుకు ధాన్యమును రైళ్లలోను స్టీమర్లలోనుపంపుటకు యేర్పాట్లుజరిగినవి. ప్రజల కష్టములను ఆధారముగా గైకొని రాజకీయముగా లాభముపొంద బ్రయత్నింపకుండ నాయకులు ఇండియా ప్రభుత్వమునకును, బెంగాలు ప్రభుత్వమునకును తోడ్పడుచు, పరస్పర సహాయము గావించుకొనుచు దక్షతతో వ్యవహారము నిర్వహించిన కొన్ని వారములలో బెంగాలు దుస్థితి తొలగగలదు.

భూటోగారు

తరువాత భూటోగారు మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వమువారేమియు చేయజాలని యెడల చర్చవలన ప్రయోజన మేమియు లేదని చెప్పెను. అత్మరాజ్యముల యుద్ధ భేదీలను భారతదేశము నుండి ఆస్ట్రేలియా, కెనడాలకు పంపవలెనని ఆయన సూచించెను.

గ్రిఫెత్సుగారి సూచన

ఇండియా ప్రభుత్వమువారి తాబేటి గమనమును, రాష్ట్రీయ ప్రభుత్వముల పెంకెపట్టును, అడ్డుతగులు వైఖరిని బిగోపేయ గ్రూపు సభ్యుడగు గ్రిఫిత్సుగారు విమర్శించి నట్లు సూచనలు గావించెను. అని యేవన, (1) దేశమందంతట పట్టణ ప్రాంతములలో రేషనింగు అమలుచేయుట (2) ఇసేవల కల

(2..వ పేజి చూడుడు)

స్మాలెన్స్కుకు 50 మైళ్లలో రష్యను సేన

ఖార్కావునగరం ఖాళీయగుచున్నది

లండను, ఆగస్టు 10:—

స్మాలెన్స్కునగరమున స్మాలెన్స్కు నగరమునకు చాలా సమీపమున అనగా 50 మైళ్ల తూర్పున గొప్ప సోవియటుసేన ఉద్భవించినదని నిన్న జర్మను ప్రకటన వెలువడినది. బ్రియాన్స్కుకు ఉత్తరముగాపోవు రైలుమార్గము మీదుగా రష్యను లిదివరకే స్మాలెన్స్కు వంకకు ముందుకువచ్చిరి. ఇప్పుడు కేవలము 50 మైళ్ల దూరమున నున్నారు.

ఇంకను ఉత్తరమున స్మాలెన్స్కు రంగ ఉత్తరభాగమున వ్యాస్మాకు వైరృతిగాగల స్థలములు యుద్ధభూములైనవి. వీటిలో కిరావు ముఖ్యమైనది. నేడుదయమునుండి కిరావుపై సోవియటు సేనలు ఉద్ధతి చూపసాగినవని జర్మను వార్తాసంఘము ప్రకటనచేసెను. స్మెలన్స్కు వ్యాస్మా మధ్యప్రదేశము చాలాచోట్ల వారి గొల్బలములు టాంకులు జర్మనులపై గవిసెను.

ఖార్కావు ఖాళీ

తమ తిరోగమన మార్గములన్నిటిని ఒక్కొక్కదానినే రష్యనులు స్వాధీనపరచుకొను చుండుట గమనించి శత్రుసేనలు ఇంకను కొన్నిమార్గములు మిగిలియున్నప్పుడే ఖార్కావునుండి వెనుకకుపోవుట మంచిదని తలచినట్లున్నది. ఒక్కమారుగా వదలి పోవుచో, సోవియటులు బలము ఇప్పుడే నీపరు నదికి పడమరగా వచ్చి అచ్చట నున్న తన సేనను మట్టుపెట్టును. అందువల్ల శత్రువు రష్యనులను పీల్చినంత వరకు నిరోధించుచు క్రమక్రమముగా వెనుకకు తగ్గవలసి వచ్చుచున్నది. పోల్టావా మీదుగా కీవుకు పోవు రైలుమార్గము జాప్రోరిజీ మీదుగా క్రిమియాకు పోవు రైలుమార్గము ఇవి తప్ప ఖార్కావు నుండి పారిపోవుటకు ఇతర మార్గములు జర్మనులకు లేవు. మిగత వన్నియు సోవియటు వశమునందున్నవి.

ఖార్కావుకు ఇరుప్రక్కల సోవియటుసేన

ఖార్కావునగరమున ఉత్తరదిశను స్లాటినో రైల్వేస్టేషను హస్తగతి మొనర్చుకొన్న సోవియటు బలము నగరమునకిప్పుడు 8 మైళ్ల దూరములోనున్నది. నగర పరిసరాలను వారిసేనలు వెడుచున్నవన్నమాట, ఖార్కావు ఈశాన్యదిశను 10 మైళ్లలో గలదు, గూడ వారి చేతిలోనికి వచ్చెను.

ఉత్తరదిశను ఇట్లుండగా ఆగ్నేయ దిశను చుట్టుపేవుకుండి నగరము వంకకు నడచు సోవియటు బలము, నగరమునకు 20 మైళ్ల దూరములోనుగా నున్నది. ఖార్కావుకు వైరృతిగా మెరెఫాను ఆక్రమించుట రష్యనుల ఉద్దేశ్యము. దానిని పట్టివేసినచో, నీప్రో పెట్రోవస్కు జాప్రోజీలకు పోవు రైలుమార్గములను జర్మను లుపయోగించుటకు వీలుండదు.

హిటలరు డివిజనులు గ్రాస్ డ్యూచ్‌లాండు డివిజనులు డాస్‌రీచ్ డివిజనులు అనబడు సుప్రసిద్ధమగు జర్మను డివిజనులు ఖార్కావులో నున్నవి.

రష్యను లిచ్చటికి త్రోత్తిసేవలను తెప్పించి. మొట్టమొదట టాంకులను శత్రుసేన లోనికి నడిపించి ఆ సేనను అనేక భాగములుగా చీల్చి ఒక్కొక్క చీలికనే పరిశూర్చు, వారి యుద్ధతంత్రమునకు తిరుగు లేకుండ ఉన్నది.

బ్రియాన్స్కు ప్రదేశం

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 30 మైళ్లలో నున్న ఖాటినెట్సును రష్యనులు పట్టుకొనిరి. ఈ సంగతి వారిప్రకటనలో ప్రత్యేకముగ కాకలదు. బ్రియాన్స్కుకు ఆగ్నేయమునుండి వచ్చునేవ క్రొత్తగా పడమర చాలాచోట్లనుండి శత్రుసేనను తరలించెను.

లోకోవయా మీద సోవియటు విమానదాడి జరిగెను. శత్రువైనికులను తరలేయుటకు ఏడుట్రక్కులు దగ్ధమైనవి.

for QUALITY COFFEE
Consult:-Planters Coffee Propaganda, Guntur and Branches.

కావలెను

గుర్రాటాల ఎస్టేటులో, కాణాదార్లుగా పనిచేయుటకు రిటైన్యూ పనియందు సమర్థత గలవారు, కావలయును. దరఖాస్తు దారులు ది 25-8-48 తేదీలోపుగా స్వయంగా ఆలమూరు మకాంలో హాజరు కావలెను.
Zamindar, of Gutala etc. Estates,
తూర్పుగోదావరిజిల్లా, ఆలమూరు.

టెండరు నోటీసు

త్రాడిపత్రివద్ద పెన్నారు నదిపైని వంతెనకు కలియు రోడ్లనువేసి, కంకర వేయుటకు క్రొత్త టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది 21-8-48 వ తేదీ మధ్యాహ్నం గం 3 లవరకు, అనంతపురం జిల్లాబోర్డు ఇంజనీరుగారిచే తీసుకొనబడును. (అంచనా మొత్తము రూ 37,850/- లు.) టెండ్రముల షెడ్యూలు, ఇతర డాక్యుమెంట్లకు ఇంజనీరుగారివద్ద సెట్టు ఒకటింటికి రూ. 1/- చొ॥ చెల్లించి తీసుకొనవచ్చును. సదరు డబ్బు వాపసుచేయబడదు.

అనంతపురం, ది 7-8-48. } జి. వెంకటాచలం, జిల్లాబోర్డు ఇంజనీరు.

ప్రకటనలు

భీమవరంలోని రి. స. నెం 70/2 లో 2½ సెంట్ల స్థలం, యిల్లు వగైరాలను దామరాజు సుందరమ్మగారు నాకు అమ్మి అగ్రిమెంటును వ్రాసి అస్తిని స్వాధీనపరచినందున నేను సొమ్ము ఖర్చుపరచి మరమ్మతులు చేయించి భుక్తపరచుకుంటున్నాను. సదరు ఆస్తిని యితరులు క్రయం పొందుటకు హక్కు సావుకాశములు లేవు.
(సం) యేలేశ్వరపు అన్నపూర్ణమ్మ, భీమవరం, 8-8-48.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1948-44 సం॥నకు ఆదవాని మునిసిపల్ హైస్కూలుకు కావలసిన హాల్బిలేక మలబారు లేకసామానులు అనగా బెంచీలు, కుర్చీలువగైరా తయారుచేసి సప్లయి చేయుటకు 26-8-48 తేదివరకు ఉదయము 11 గం॥లు, సాయంకాలం 3 గం॥ల మధ్య సీలువేయబడిన టెండర్లను ఆదవాని మునిసిపల్ కమీషనరుగారు లేక వారు లేనప్పుడు మేనేజరుగారివలన తీసుకోబడును.

ఇతర వివరములను మునిసిపల్ ఇంజినీయరుగారి ఆఫీసులో తెలుసుకోవచ్చును లేక రూ. 3/- రూపాయలు చెల్లించి దరఖాస్తు ద్వారా తెప్పించుకోవచ్చును.

ఆదవాని మునిసిపల్ ఆఫీసు, 6-8-48 | మహమ్మద్ మెహిదిహుసాన్, కమీషనరు.

ఏలం నోటీసులు

విజయనగరం యెస్టేటు యిలాకా గజపతినగరం "ఎ" శాఖా గిట్టుపల్లి గ్రామం, సర్వే నెం 76 రులో యం. 50-00 మెట్టసాగుకు పనికివచ్చే భూమిసాగుహక్కు నజరానాకు విజయనగరంకోటలో 1-9-48 తేదిని రోలం వేయబడును. మిగతా భోగట్టా వలయువారు హుజూరు ఆఫీసులో గానీ శాఖాఆఫీసులో గాని తెలుసుకొనవచ్చును.
(సం.) కె. ఎన్. అనంతరామన్,
ఎస్టేటు కలెక్టరు.

ఈ దిగువ నుదహరించిన రేవిడి శాఖా గ్రామాధుల బంజర్లు మెట్టసాగు హక్కు నజరానాకు 14-8-48 తేదీని భీమునిపట్నం గ్రామములో బహిరంగంగా వేలం వేయబడును. కావలయు భోగట్టా స్థిరాస్తేటు కలెక్టరువారికిగాని, రేవిడిశాఖా అమీనాగారికిగాని వ్రాయవలెను.

గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. నెం.
ముచ్చర్ల	13	86—62
క్రిష్ణాపురం	171, 173	110—91
[illegible]	1/A	70—05
[illegible]	131, 1184	18—85
[illegible]	7.24	36—80

(సం.) కె. ఎస్. అనంతరామన్,
ఎం. ఏ., ఐ.సి.ఎస్., యస్టేటు కలెక్టరు.

ఆయుర్వేద వైద్యులకు

మా ఔషధాలు శాస్త్రోక్తముగను, అనుభవసిద్ధముగను తయారు చేయబడుటచే మంచి గుణవంతముగా నుండును. వైద్యులకు, [illegible] యిచ్చువారికిని కమీషను యివ్వబడును. వర్తకులు, పెద్దమొత్తములు, పెంపుడుమందులు, లేహ్యములు, [illegible] దొరకును. [illegible] 2 [illegible] గ్రామము, [illegible] గుంటూరు.

ఘంటలషంకారం

స్వభాను సం॥ శ్రావణ శు॥ ఏకాదశి
1948 సం॥ ఆగస్టు 12 గురువారం.
శు॥ ఏ మ 11-59 మూల రా 10-28
జ్ఞం ఉ 7-19 ల 8-50 కు.
శు॥ ద్వాదశి ఆగస్టు 13 శుక్రవారం
శు॥ ద్వా॥ ఉ 9-51 పూపా॥ రా 9-2
జ్ఞం ఉ 7-30 9-0 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు॥ దశమి
బుధవారము

యుద్ధపత్రాలు - ఉద్యోగులు

యుద్ధనిధికి విరాళముల వసూలు చేయు పనిని ప్రభుత్వోద్యోగశాఖలకు అప్పగించుపద్ధతి నీ దేశము నందలి ప్రముఖులందరును నిరసించియుండిరి. ప్రజలకు సౌకర్యములు కల్గించి, ప్రజాజీవితమును సౌఖ్యప్రద మొనర్చుటకుగా నీశాఖలందలి ఉద్యోగులకు చాల అధికారము లప్పగింపబడియున్నవి. అధికారులు తలపెట్టుచో, ఏ యధికారములనే దుర్వినియోగపరచి ప్రజాజీవితమును దుస్సహమొనర్చుటకు గూడ వారికి చాల అవకాశములు గలవు. ఉద్యోగశాఖల అధికారము లెక్కువైన కొలదియు వాని దుర్వినియోగమొనర్చి ప్రజల హింసించుటకు అవకాశము లధికమగును. అందును, యుద్ధనిధి వసూళ్ళ నధికముగ గన్పరుచ గల్గినయెడల పైఅధికారుల అభిమానముల పొందగల మను భావము ఉద్యోగులం దేర్పడుచో, ఇక వారి అవినీతిచర్యల కంతమున్నదు. ఉద్యోగు లొకమారు అవినీతి పద్ధతుల కలవడినపిమ్మట, పరిపాలనా శాఖలలో మరల నీతిప్రవర్తనను నెలకొల్పుట కష్టసాధ్యము. బహుశా ఈ విషయమునుగమనించియే ప్రభుత్వము వారు, ఇతరశాఖల విషయ మెటులున్నను, పోలీసు శాఖోద్యోగులకు మాత్రము, యుద్ధనిధి వసూళ్లయందు స్వయముగ జోక్యము గల్గించుకొనరాదని కొంత కాలముక్రింద సూచించి యుండిరి.

అట్టిస్థితిలో పశ్చిమగోదావరిజిల్లా బోర్డు వార్ కమిటీవారు మాత్రమింకను, తమ ఉద్యోగుల ద్వారా యుద్ధపత్రముల విక్రయించి వసూళ్ళ జరిపించు పద్ధతినే సాగించుటకు నిశ్చయించుట ఆశ్చర్యకరము. ఈ కమిటీవారు, గత వారము సమావేశమై, జిల్లా కలెక్టరుగారి జాబును పురస్కరించుకొని, యుద్ధపత్రముల విక్రయింది, అయిదు లక్షల రూపాయల వసూలు జేయుటకు నిశ్చయించుకొనిరి. దీనిలో హెల్తు ఆఫీసరు, జిల్లా పంచాయతీ ఆఫీసరు చెరి రు50 వేలను, ఇంజనీయరు లక్ష రూపాయలను వసూలు చేయవలెనని, నిర్ణయించి ఆపనిని వారి కంటగట్టిరి. ఇక రు20లకు పైబడిన వేతనములు గల ఉపాధ్యాయులు ఇతర ఉద్యోగులు, వారివారి జీతములబట్టి, ఎంతెంత మొత్తము నకు యుద్ధ ఋణపత్రములకొనవలెనో గూడ నిర్ణయించిరి. ఈ పద్ధతిని ప్రభుత్వమువా రెంతవరకు అమోదించెదరో మాకు తెలియదు. జిల్లాబోర్డు ఉపాధ్యాయులు గాని, ఇతరులు గాని, తమవద్ద నున్నచో, యుద్ధఋణపత్రములు యందు పెట్టబడిచేసి లాభము సంపాదించుకొనుట నెవరును కాదనరు. కాని, రు 20 ల వేతనమునకు పైబడిన ప్రతిబోర్డు ఉద్యోగియు నిర్ణీత మగు మొత్తమును యుద్ధపత్రములకు చెల్లింపవలెనని నిర్బంధించుట కంటె అక్రమముండదు. అనలే జిల్లా బోర్డు ఉద్యోగులకును, ఉపాధ్యాయులకును జీతములు తక్కువ. అదియైనను, బకాయిలు లేకుండ అందుట అరుదు. మరియొక వైపున వస్తువుల ధరలు విపరీతముగ హెచ్చి జీవనమే దుర్భరమగుచున్నది. అందుచే ప్రభుత్వమును, ఇతర సంస్థలనుగూడ తమ ఉద్యోగులకు అదనముగ అలవెన్సుల నొసగుచున్నవి. ప్రభుత్వమువారు పెద్దజీతములు గల తమ ఉద్యోగుల చేనైనను ఇటుల యుద్ధపత్రములలో నిర్బంధముగ పెట్టుబడి చేయించుటకు ఏమాత్రము తలపెట్టుటలేదు. అట్టి పరిస్థితులలో, అనలే దురదృష్టవంతులగు బోర్డు ఉద్యోగులనుండి ఈ విధముగ వసూలు చేయదలపెట్టుట కంటె ఆక్షేపణీయముండదు. బోర్డు ఇంజనీయరు మొదలగు ఉద్యోగుల విషయము గూడ ఇట్టిదే. వారి సొమ్ము నెవరివద్ద నుండి వసూలుచేయవలెనని బోర్డు వారి యుద్దేశము? ఆతనికి పలుకుబడి యుండు, బోర్డు కంట్రాక్టరులు మొదలగు వారినుండియే గదా! జిల్లా పంచాయతీ ఆఫీసరు, హెల్తు ఆఫీసరు గూడ, తమ కప్పగింపబడిన భాగమును, తమతో పనియుండి వచ్చువారి చేతనే గదా కొనిపించవలసినది. దీని వలన అవినీతి పద్ధతులును, అక్రమములును దోహద మొనగవని యెవరైన చెప్పగలరా?

యుద్ధనిధి వసూళ్లతోడను యుద్ధపత్రముల విక్రయముల తోడను ఉద్యోగ శాఖలకును, స్థానిక పరిపాలనా సంస్థలకును సంబంధము పెట్టవలసిన అవసరముగూడ ఇపుడు కనుపించదు. ఈ పనిని అధికారేతర సంఘముల కప్పగింపదగిన సమయము వచ్చినది. ప్రతి జిల్లాయందు నిపుడు "నేషనల్ వార్ ఫ్రంటు" సంఘము లేర్పడినవి. యుద్ధము నెడల ప్రజలకుత్సాహము గలిగించుటకు పెద్ద వేతనములపై జిల్లా ప్రచారకుల నియమించియున్నారు. ప్రజలలో మిత వ్యయమును పాటించు నటుల చేయుటకు ప్రత్యేకముగ ప్రచారకులను నియమించుచున్నారు. యుద్ధనిధి విరాళముల వసూళ్ళను యుద్ధపత్రముల విక్రయమును వీరి కెందు కప్పగింపరాదు. అధికారులందు కెట్టి ఏర్పాటుల గావించినను,- సాధారణ పరిపాలనాశాఖలకును, స్థానికసంస్థల సిబ్బందికిని మాత్రము వెంటనే ఇట్టి వసూళ్ళతో సంబంధము లేకుండ చేయవలసి యున్నది.

జర్మనులు నార్వేను ఖాళీ చేయలేదు

వదంతులు నిజముకాదు

స్టాకుహోం, ఆగస్టు 10:—
జర్మనులు నార్వేను ఖాళీచేస్తున్నారనే వార్తలు నిరాధారమైనవని యిక్కడి వార్త్విజను వర్గలవారు తెలుపుచున్నారు. జర్మనులు ఒకవేళ ఖాళీచేస్తే వారు దక్షిణ నార్వేఖాళీచేయుటకు పూర్వం ఉత్తర నార్వేను తప్పక ఖాళీచేయవలసియుండునని తెలుపబడుచున్నది. కొద్దికాలములో జర్మనులు బహుశా నార్వేను ఫిన్లాండును ఖాళీచేయవలసివచ్చునని దోచుచున్నప్పటికి ఇట్టి యత్నాలు జరిగినట్లు యింతవరకు గూఢిగా వార్తలు తెలియలేదని విషయము తెలిసినవారు అనుచున్నారు.

భారత శాసనసభ- ఆహార సమస్య

(1-వ పేజి తరువాయి)

సర్ జయుద్దీన్

ఇండియా ప్రభుత్వమువారు దేశమంతటికి ఒకేవిధానము నవలంబింపవిలగునట్లును, రాష్ట్రములు ఇండియా ప్రభుత్వము నడిచెన్నులో పాడువకుండ చేయుటకును ఇండియాప్రభుత్వ శాసనములో తగిన సవరణములు చేయవలెనని సర్ జయుద్దీన్ గారు చెప్పిరి.

రావుబహద్దూర్ శివరాజ్

రావుబహద్దూర్ శివరాజ్ గారిట్లు చెప్పిరి: ఇదివరకుగూడ భారతదేశములో ఆహారస్థితి దుర్భరముగా నుండెను. కాని యిట్టిదుస్థితి నోరులేని వ్యవసాయకులకు మాత్రమే సంబంధించియుండుటచే ప్రభుత్వము వారెట్టి ఆదుర్దాచూపకుండిరి. ఇప్పుడు పట్టణప్రజలకు కష్టములు కలుగుచుండుటవల్ల ఈ సమస్య చాలా ప్రాముఖ్యము వహించినది. ఎక్కువ ఆహారము పండించుటకు ప్రభుత్వమువారు గట్టి ప్రయత్నము లేమియు చేయలేదు. సాగుచేయదగిన భూము లింకా చాలా వున్నవి.

1770 సం॥ర సామ్యము

కె. సి. నియోగిగారిట్లు చెప్పిరి:—
ఇప్పుడు బెంగాలులో నేర్పడిన దుస్థితి 1770 సం॥లో నేర్పడిన దుస్థితివంటిదిగా నున్నది. అప్పుడు తమ ఉద్యోగియుల పేర ఈస్టిండియా కంపెనీ ధాన్యమును దాచెను. దేశములో ఈస్టిండియా కంపెనీ యింకనున్నది. లార్డ్లుకైవు యిప్పుడు లేకపోవచ్చును. కాని ప్రభుత్వస్థానములలో క్లైవుస్ట్రీటు ప్రభువు ఉపవిష్టుడై యున్నాడు. (నవ్వు; కరతాళధ్వనులు) సర్ ఎడ్వర్డ్ బెంథాల్ గారి ఉపన్యాసములవలన నాకు పూర్వస్థితులు జ్ఞాపకమువచ్చుచున్నవి. అప్పుడు దేశ ప్రజలు పరిగణనీయులు కాకుండిరి. క్లైయివు స్ట్రీటు నందు నివసించువారికి మాత్రమే ప్రాముఖ్యమొసంగుచుండిరి. కలకత్తాకు, హౌరాకు, పారిశ్రామిక ప్రాంతములకు సప్లయిలు పంపుటకు చేయుచున్న సహాయము విషయమై బెంథాలుగారు వాగ్ధాటితో యేమేమో చెప్పిరి. కాని బెంగాలునందలి లోపలి భాగములలో ఆహారం సరఫరా యగుటకు చేయుచున్న సహాయమును గూర్చి ఆయన ఒక్క మాటయైనను పల్కక పోయెను. క్లైయివు స్ట్రీటే కలకత్తా యని, కలకత్తాయే బెంగాలని సర్ ఎడ్వర్డుగారు తలచుచున్నట్లున్నది. ఈస్టిండియా కంపెనీ నైఖరి కూడ యిట్టిదిగానే యుండెను.

సర్దార్ శాంతసింగుగారు

ప్రభుత్వమువారు రాజకీయోద్దేశములతో వ్యవహరించుచున్నారుగాని ఆహార సమస్యను పరిష్కరించు నుద్దేశ్యముతో వ్యవహరించుటలేదు. యుద్ధనిధికి చందా లిచ్చువారికి చక్కెర, ఉప్పు, కిరసనాయిలు అమ్ముటకు సుత్తి యిచ్చిరని ఒకవార్త వచ్చెను. సింధుప్రభుత్వమువారు గోధుమలను మణుగుకు 6 లేక 7 రూపాయల చొప్పున కొని 15 రూపాయల చొప్పున అమ్మి లాభములు సంపాదించిరనిగూడ తెలిసెను. ఇట్టి లాభములు ప్రభుత్వమువారి కెందుకు చెందవలెను? రైతుల కెందుకు చెందరాదు?

ఆహారశాఖసభ్యు డడ్డు వచ్చి ఈ లెక్కలన్నియు నిరాధారమైన వనియు, అసత్యమైన వనియు చెప్పెను.

రాజప్రతినిధి తన అధికారమును ఉపయోగింపవలెను

హుస్సేన్ భాయ్ లాల్జీగారిట్లు చెప్పిరి:—
రాష్ట్రము లన్నియు ఒకే విధానము వలంబించునట్లు చేయుటకును, కేంద్రప్రభుత్వమువారి ఉత్తరువులను శిరసావహించునట్లు చేయుటకును రాజ్యాంగ సంబంధమగు ప్రతిబంధకము లున్నవనుకొనుటకు నే నెంతమాత్రము అంగీకరింపజాలను. హోం డిపార్టుమెంటు, ఆర్థికశాఖల ఉత్తరువులను, ప్రచారశాఖ ఉత్తరువులను సైతము రాష్ట్రీయ ప్రభుత్వములు తూ, చా, తప్పకుండ అమలు చేయుచున్నారు. పార్లమెంటు అధికారములన్నియు రాజప్రతినిధికి కలవు. రాష్ట్రములు అడ్డు తగులుచో, వారు ఈ అధికారముల నన్నియు ఉపయోగింప వీలగును. యుద్ధావసర మేర్పడుచో చాలా విషయములలో యిప్పుడు వ్యవహరించుచున్నట్లు వ్యవహరింపరనుట నిక్కచ్చు.

అసమర్థతయే కారణము

ప్రభుత్వమువారు మాటిమాటికి పప్పులో కాలువేయుచుండుటచేతను, అసంగతమగు కార్యవిధానము నవలంబించుచుండుటచేతను, ప్రభుత్వాధికారులు అసమర్థతను జూపుచుండుటచేతను దేశము యిట్టి దుస్థితికి వచ్చెనని డా॥ పి. ఎన్. బెనర్జీగారు చెప్పిరి.

ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసంలేదు

నవాబ్ జాదాలికాయతాలీఖాను గారిట్లు చెప్పిరి:—
స్థితిగతులను చక్కదిద్దుటకు తామేమి చేయదలచిరో ప్రభుత్వమువారు తెలిపియుండలేదు. ప్రభుత్వ సూచనలపై సభ్యులసలహా కోరియుండలేదు. ఈ కారణములచేత చర్చయొక్క ఉద్దేశ్యము సంపూర్ణముగా భగ్నమైనది. ప్రభుత్వమువారేమిచేయ సంకల్పించుచున్నారో తెలియనిది అనధికారసభ్యు లెట్లు తోడ్పడగలరు? సమావేశము ముగియబోవు సమయమున ఈ చర్చ జరుగుటకు ప్రభుత్వమువా రేర్పాటు చేసిరి. ప్రజలు ఆహారమునకై అలమటించుచుండ ప్రభుత్వమువారు ఉన్నతవిద్య నభివృద్ధిచేయు విషయమై ఆలోచించుచున్నారు.

యుద్ధం ప్రారంభమై చాలా కాలమైనను మున్ను మొన్నటివరకును ప్రభుత్వమువారు ఆహారశాఖ నేర్పరుపకపోయిరి. దేశీయులందరిగూడ వారు నిర్లక్ష్యభావముతో చూచుచుండిరి. ఈ రెండువిషయములలో ప్రభుత్వమువారు కనబరిచిన అశ్రద్ధ క్షమార్హము కాదు. రాష్ట్రీయప్రభుత్వములు వారికి తోడ్పడకపోయెను. రాజకీయపక్షములు వారికి తోడ్పడకపోయెను. ప్రభుత్వపక్షమునకు ఆకర్షింపబడినవారుమాత్రమే వారికి తోడ్పడుచున్నట్లు కనబడుచున్నది. ఈ దేశమునందలి ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారు మాటిమాటికి తృణీకరించుచుండిరి. నిర్లక్ష్యభావముతో చూచుచుండిరి. ప్రజలు తోడ్పడవలెనని యిప్పుడు కోరుటకు వారి కేమి హక్కుకలదు? తోడ్పనివారు ప్రజలుకారు ప్రతియడుగున ఈ తోడ్పాటును ప్రభుత్వమువారు నిరాకరించిరి. ప్రజలతోడ్పాటును నిర్లక్ష్యభావముతో జూచిరి.

ఆహారవిధానమునకు ఆటంకములు కలిగించిన వారిని నిరసింపవలెనని ప్రభుత్వమువారు దేశప్రజలను కోరిరి. కాని యిట్టి ఆటంకములు కలిగించినవా రెవరో తెలుపుదైర్యము ప్రభుత్వమువారికి లేకపోయెను. ప్రస్తుతి ఇండియాప్రభుత్వము ప్రజల విశ్వాసమునకు పాత్రమైనదని కాదని నా నమ్మకము. ప్రజలకు కావలసిన వస్తువులలో ఆహారము ప్రధానతమమైనది. ప్రజలకు ముఖ్యంగా కావలసిన ఆహారము నందజేయుటలో ప్రభుత్వమువారు చాలా అశ్రద్ధ గనబరుచుచుండిరి. ఇట్టి పరిస్థితులుండియైనను ప్రభుత్వమువారు శ్రద్ధవహింపవలెను. క్రొత్తపంట వచ్చువఱకు ప్రభుత్వమువా రిట్టి చిక్కులలో నుండరని ఆశించుచున్నాను.

ఆహారసభ్యుని ప్రత్యుత్తరము

ఆహారశాఖసభ్యుడు సర్ అజిజుల్ హక్ గారు చర్చకు ప్రత్యుత్తరమిచ్చుచు ఇట్లు చెప్పిరి:—
ఆహారసమస్య తీవ్రరూపం దాల్చుటకు ఒక్కొక్క సభ్యుడు ఒక్కొక్క కారణము తెలిపెను. కాని ఏ ఒక్క కారణమువల్ల ఈ స్థితి కలుగలేదని గమనింపవలెను.

బర్మానుండి దిగుమతులు

బర్మాదేశం శత్రువశమగుటచే బర్మా బియ్యం సప్లయిలు ఆగిపోయినవనియు అందుచే ఈ విషమస్థితి ఏర్పడినదనియు కొంతమంది అభిప్రాయం తెలిపిరి. కాని భారతదేశపు వరిపంట సాలుకు 2½ కోట్ల టన్నులనియు, బర్మానుండి వచ్చుచుండిన బియ్యం సాలుకు 15 లక్షల టన్నులనియు సుస్థిరమైన బర్మాకోల్పోవుటవల్ల లేకపోయిన ఇబ్బంది అంత చెప్పతగినది కాదని తేలును.

తనకుమాలిన ధర్మం

భారతదేశంలో ఉత్పత్తియగు ఆహారం భారతీయులకే చాలనప్పుడు ఇతర దేశాలకు ఇచ్చుటనుండి ధాన్యం ఎగుమతి చేయుట తనకుమాలిన ధర్మమని పలువురుసభ్యులు విమర్శగావించిరి. కాని ఈవిధంగ ఇతర దేశాలకు ఎగుమతిచేయబడిన ధాన్యపు మొత్తం అతి స్వల్పమైనదని సుస్థిరగ్రహింపవలెను. 2600 టన్నుల బియ్యం సింహళమునకు పంపబడెను. ఇతర దేశాలలోనున్న మిత్రసేనలకు 100 టన్నుల పంపబడెను. ఈ 2600 టన్నులవల్ల ఆహార స్థితి తారుమారు కాజాలదు.

ఇండియాప్రభుత్వం శ్రద్ధ

నేను ఆశాఖ పరిపాలన బాధ్యత తనకప్పగించినదిమొదలు నేను సహోద్యోగులు రాత్రింబవళ్లు ఈ విషయమై పనిచేయుచున్నాము. ఆహారం భారతగవర్నరాష్ట్రాలకు సకాలంలో ఆహారద్రవ్యాలను అందజేయు విషయమై మాశక్తి కొలది తగుచర్యలు తీసికొనుచున్నాము.

రవాణా నిర్బంధాలు

ఇటీవల సరకుల రవాణావిషయమై అన్ని నిర్బంధాలను రద్దుచేయవలసిన అవసరం ఏర్పడెను. ఇండియాప్రభుత్వంవా రిట్టి చర్యతీసికొనక తప్పనదికాదు. ఇట్లు జరుగకయుండిన పరిస్థితులన్నియు తారుమారై ఆహారసమస్యసరించి మనము నేడు శాంతముగ చర్చించుటకే వీలుండెడిదికాదు. భారతదేశం ఒక భాగంలో చెప్పుటకు వీలులేని పరిస్థితులేర్పడి సాంఘికజీవితం తారుమారై యుండెడిది.

(4 వ పేజి చూడుడు)

స్టేటుకౌన్సిలు ఆమోదం

రెసిప్రోసిటీచట్టం సవరణ బిల్లు

ఢిల్లీ, ఆగస్టు 10:—
భారత అసెంబ్లీలో యిదివరకే ఆమోదించబడిన పరస్పర సహాయచట్టము పరణబిల్లు రెసిప్రోసిటీయాక్టు యెట్టిసవరణలు లేకుండా యీవాళ స్టేటుకౌన్సిలులోకూడా ఆమోదించబడెను. దక్షిణాఫ్రికాలోని స్థితిగతులను గురించి యీసభలో యిదివరకే చర్చజరిగింది గనక దానిని గురించి నేడు మళ్ళీ చర్చించకుండానే సభవారు యీ బిల్లును ఆమోదించవలెను. అని దీనినిరూపొందించిన బోజమనుగారు సభలో చెప్పారు.

పండిత కుంజ్రూగారు

ఈ బిల్లువల్ల యెట్టిలాభమున్ను కలుగకుండని తోచదు. ఇండియాలోవున్న దక్షిణాఫ్రికాదేశీయులకుగల వోటింగుహక్కును తొలగించడానికి దీనివల్ల యిండియాలో ప్రభుత్వాలకు కలుగుతుందా అనేదే ముఖ్య విషయం. 1935 యిండియా ప్రభుత్వచట్ట ప్రకారం యిటువంటిహక్కు ఇండియాలో ప్రభుత్వాలకు కలగ దవడానికి కెట్టి సందేహమూలేదు. ఇండియాలో వుద్యోగులుగా వున్న దక్షిణాఫ్రికా దేశీయులను తొలగించడానికి కూడా యిండియా ప్రభుత్వంవారికి హక్కు లేదు. వీరిని తొలగించవలెనని భారత శాసనసభల వారు ఒకవేళ కోరినప్పటికీ వారికి కూడా యిటువంటి అధికారం లేదు. గనక యిండియా ప్రభుత్వ చట్టంలో వెంటనే సవరణలను చెయ్యవలెనని యీయా ప్రభుత్వంవారు బ్రిటను ప్రభుత్వంవారి కోరవలెను. అని పండిత్ కుంజ్రూగారు చెప్పారు.

మరి కొంతమంది సభ్యులుకూడా పండిత్ కుంజ్రూగారి కోరికను బలపరిచారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వంవారు అక్కడ భారతీయులకు చేసిన అన్యాయానికి ప్రతీకారము వెంటనే జరగవలెను. అందు నిమిత్తం యిండియా ప్రభుత్వ చట్టములో వెంటనే సవరణలు జరుగవలెను. దక్షిణాఫ్రికా దేశస్థుల ఆర్థిక శాంక్షనులను కూడా అమలు జరుపవలెను. అని చాలామంది సభ్యులు చెప్పారు.

ఈ రీతిగా బ్రిటను ప్రభుత్వంవారు యిండియా ప్రభుత్వచట్టంలో సవరణను చేసినపుడల యిండియా విషయంలో వారు అనుకూలభావముతోనే కలిగివున్నారని లోకానికి బాగా చెల్లడి అవుతుంది అని హుస్సేను యిమాంగారన్నారు.

బోజమనుగారు

ఈ బిల్లు ప్రత్యేకంగా దక్షిణాఫ్రికా దేశం నిమిత్తం మాత్రమే వుద్దేశించబడలేదు. బ్రిటిషు కామన్వెల్తులో లేదేశంలోనైనా భారతీయులు ప్రభుత్వోద్యోగులుగా వుండడానికి యేవిధమైన అభ్యంతరమున్నూ లేదు. ఆలాగు యితర దేశాలలో ప్రభుత్వాలవారు భారతీయులకు ఉద్యోగాలనియ్యకుండా వుండేయడం దీనికి వారి పరిపాలనా విధానమే కారణం. కామన్వెల్తులో యితర దేశాలలోకూడా యిటువంటి బిల్లులనే చేసేయడల్ల యింకా చాలా అధికమైన చిక్కులుకూడా కలుగుతాయి. ఇండియా ప్రభుత్వచట్టంలో సవరణలను చేయవలెనని ఇండియా ప్రభుత్వంవారు బ్రిటను ప్రభుత్వంవారిని కోరవలెనని పండిత్ కుంజ్రూగారున్ను యితరులును యీవాళ యీ సభలో చేసిన సూచనలు సహేతుకంగానే వున్నాయి. దీనినిగురించి యిండియా ప్రభుత్వంవారు ముఖ్యంగా ఆలోచిస్తారు అని బోజమనుగారన్నారు.

డాక్టరు ఖరేగారు

ఈ బిల్లు వెంటనే అమలులో పెట్టబడును. ఈ బిల్లువల్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం విషయంలో తగినంత ప్రతీకారం చెయ్యడానికి ఇండియాప్రభుత్వానికి అధికారం లభించనిమాట నిజమే. దక్షిణాఫ్రికా స్వతంత్రదేశం (డిపెండెన్సీ) అనేవిషయమును యీ సభవారు మరువగూడదు. ఇండియా పరాధీన దేశం కావడంవల్ల రాజకీయంగా మనకు చాలా అసౌకర్యాలువున్నమాట నిజమే, అని ఖరేగారు చెప్పారు.

ఈ నెల 12 వ తేదీని మళ్ళీ సభజరుగుతుంది. ఆనాడు ఆహారపదార్థాలను గురించి చర్చజరుగుతుంది.

యుగోస్లావియా మంత్రుల రాజీనామా

యం. బాజిడార్ ప్యూరిచ్‌గారు కొత్త ప్రధాని

లండన్, ఆగస్టు 10:—
యుగోస్లావియా ప్రభుత్వం రాజీనామా చేసినట్లు యీ రాత్రి అధికారరీత్యా ప్రకటింపబడెను.

పీటరురాజుగారు యం. బాజిడార్ ప్యూరిచ్ గారిని కొత్తప్రధానిగా యీ రాత్రి నియమించారు.

యుగోస్లావు క్యాబినెటు ప్రతిష్టంభనను అతి తొందరగా పీటరు రాజు పరిష్కరించెను. పార్టీకలతలు లేకుండా ప్రభుత్వకార్యములు సాగింపగల కొందరు ఉన్నతోద్యోగులుకూడా॥ బాజిడార్ ప్యూరిచ్ గారికింద క్రొత్తప్రభుత్వమంత్రులుగా పనిచేయుదురు. శత్రుదండయాత్రను నిరోధించిన జనరలు మిహాలోవిచ్ గారినే యుద్ధమంత్రిగా నుంచుకొన్నందున కొత్తప్రభుత్వమునకు వారి యందు విశ్వాసము విదితమగుచున్నది. ఈ కొత్తప్రభుత్వం యీ నెలలో కైరోపురూరునని ఎంచబడుచున్నది.

ఫ్రెంచి జాతీయ కమిటీ

అమెరికా బ్రిటను ప్రభుత్వాల అంగీకారం

న్యూయార్కు, ఆగస్టు 10:—
ఫ్రాన్సు వెలుపలయుండే ఫ్రెంచిప్రజలకు కాలనీలయొక్క ప్రభుత్వముగా ఫ్రెంచి జాతీయ కమిటీని అమెరికా, బ్రిటను ప్రభుత్వాలు అంగీకరించాయని అల్జీయర్సునుండి సమాచారం తెలుపబడుచున్నది.

ప్రకటన

నూరవసంబరు నూలులో జరీభుగడి చీరలు, కలరువారి, కరరశాలలో 3 అం॥ నుండి 6 అం॥ వెడల్పు కలిగిన బార్డర్లు గలవి 5 గజ నుండి 6, 7 గజ పొడవు గల చీరలు గ్యారంటీ రంగులతో గజం రు. 2-4-0 మొదలు రు. 3-8-0 లో గలవు. డిజా బిల్కు, జరీ బార్డర్లు గజం రు. 3-8-0 మొదలు రు. 6-0-0 వరకు గలవు. ఒకదఫా పరీక్షించి చూసేవి.
శి. లింగిశెట్టి,
జవళి వ్యాపారి కోయంబత్తూరు.
C. Lingi Chetty,

రమణవిలాస్టిన్

పేర్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి సంభోగసూరో తృప్తి కొందించు పరమఔషధం. రూ. 1/- మదనమంజరీ ఫార్మసీ, 184 బైనాలబారు, మద్రాసు.
కెనాలి:—రవలక్ష్మి అండ్ కో.
అనంతపురము:—వై. సాంబయ్య, జార్జిపేట.
అనకాపల్లి:—శి. యం. బ్లోర్సు,
కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడు.

అసలు "ఇంద్ర" గడియారాలు



నలుచతురపు గోడ గడియారాలు నలుచతురపు తెల్లని డయలు, నల్లని అరబ్బీ అంకెలు గంటలు, అరగంటలుకూడ కొట్టును.

10 సంవత్సరాలు గ్యారంటీ.

12" డయలు ..... రూ. 65
10" డయలు ..... రూ. 55

జలాల్ అండ్ సన్సు

46 (ఎ), రతన్‌బజారు, మద్రాసు.
బ్రాంచీలు:— అబిడ్ రోడ్డు, హైదరాబాదు (దక్కన్). మౌంటురోడ్డు, మద్రాసు. కింగ్స్‌వే, సికందరాబాద్, దక్కన్.

నెరసిన వెంట్రుకలను పోగొట్టుకొనుడు

డి-సైట్ నూనె

మీ వెంట్రుకలు యేకారణంవల్ల నెరసినా పరవాలేదు, చల్లాని కెట్టి వాని కలుగకుండా, యథాప్రకారం నల్లగా మార్చుకొనవచ్చును. ఇది వెంట్రుకల రంగు గాదు. మూలికలనుంచి శాస్త్రయుక్తముగా తయారు చేయబడిన సువాసన తైలనూనె. మెదడుకు టానిక్కు. ఎండకు రక్షణనంటిది. వెల బుడ్డి 1-కి రూ. 3/- (పెద్ద సీసా) పోస్టేజి వేరు. రెండు సీసాలు రూ 5/- లు, పోస్టేజి ఉచితము. చిన్న సీసా రూ 2/- పోస్టేజి వేరు. ఈ సీసా కొను ప్రతివారికి, 1 సీసా రూ 2/-ల ఖరీదుగల మా ప్రఖ్యాతమగు మ్యూజిక్ సెంటు ఉచితముగా యివ్వబడును. 6(2-80)

EAST & WEST TRADING Co.,
P.B. No. 282 (A. Pm.) Lahore.

వెంట్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

ఒటో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అది మనోహరమైన అత్తరు - అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

¼ ఔం సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-0

పార్సిల్ యేజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2. No. A

స్పష్టంగా కనపడుతున్నదాన్ని యెవరు కాదనలేరు.

ఇకపోతే నిరాలను గురించి గొప్పగా చెప్పుకుంటున్నాము. అవి షాంపేన్, మరియు మామూలు కలముల కన్నా నిర్దుష్టమైన నిరా. వ్రాతి శాశ్వతంగా వుంటుంది. కాగితాన్ని చెరుపదు. మీరు నమ్మడానికి సంశయింపవచ్చును. ఒకసారి వాడి చూడండి. మాతో యేకీభవిస్తారు.

రేడియో నిరాలు.

గనోక్సైల్
అన్ని నెగలకు
అన్ని చోట్ల దొరకును.

మద్రాసు హైకోర్టు :

షియాలీ కేసు తీర్పు వివరాలు

19 వ ఆర్డినెన్సు శాస్త్రీయమైనదనునిర్ణయము

చెన్నపురి, ఆగస్టు 10:—

స్పెషల్ కోర్టుల విచారణ సందర్భమున వైస్రాయి జారీ చేసిన 19 వ ఆర్డినెన్సు శాస్త్రీయమేనని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లీచ్, న్యా॥ కింగ్, న్యా॥ లక్ష్మణరావుగారలు నూడవ తేదీన ఇచ్చిన తీర్పుకు కారణాలను వివరాలను న్యాయమూర్తులు ఇవాళ వివరించిరి.

తీర్పు వివరాలు

న్యాయమూర్తులు తమ తీర్పు నందిట్లు చెప్పిరి:- షియాలీ కేసులో పిటిషనరుకు తోడు మరి ఏడుగురు ముద్దాయిలు ఉప్పు నూరు కైల్వేవంతెనను ప్రేల్చివేయ ప్రయత్నించిరను కేసును చెంగల్పట్టుజిల్లా సెషన్సుజడ్జి విచారించి శిక్షచెప్పియుండిరి. అది వరకు 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సును రద్దుచేయుచూ, ఆ కోర్టులు చెప్పిన శిక్షలు క్రిమినల్ ప్రొసీజరుకోడ్డుక్రింద చెప్పిన వేనా అను ప్రశ్నలో వైస్రాయి అధికారము సందర్భమున ఇచ్చట అక్షేపణ తెలుపబడినది. సదరు ఆక్షేపణప్రకారం 1943 సం॥పు 19 ఆర్డినెన్సు మూడవ సెక్షను 1 వ సబ్ సెక్షను వైస్రాయి అధికారమును మించినదని వాదించబడెను.

వైస్రాయి సాధారణ లెజిస్లేచరుకుగాని మరి దేనికిగాని సబార్డినేటు అని ఎంచరాదు. ఫెడరేషన్ అమలులోనికి రచ్చినచో ఫెడరల్ లెజిస్లేచరుకు ఎట్టిఅధికారములుండునో అతనికా అన్నిఅధికారములు నూ యున్నవి. అతనికి రాష్ట్ర శాసనసభవారికున్న అన్ని అధికారములుగూడా ఉన్నది. భారత ప్రభుత్వచట్టమును సవరించు అధికారము పార్లమెంటుకు ఉన్నదన్నమాట నిక్కువమే కాని ప్రస్తుతము అతనికి మాడు జాబితాలలో నూ సాధారణ లెజిస్లేచరుకు ఉన్న అధికారములు ఉన్నవి. క్రిమినల్ కేసుల సందర్భమున, లా సందర్భమునశాసనము చేయుటకు అతనికి అధికారము ఉన్నది. ఫెడరల్ కోర్టు వారైననూ అతని అధికారమును ప్రశ్నించి యుండలేదు. 19 వ ఆర్డినెన్సును జారీచేయుటకు పూర్వము అతడు క్రిమినల్ ప్రొసీజరుకోడ్డు నందలి కొన్ని సెక్షనులను రద్దుచేసియుండవలసినదని యే సూచించిరి. పైగా ఫలానికేసులు ఫలానివారు విచారించవలెనని విధులను నిర్వచించవలెనని గూడా చెప్పిరి. 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సులో కొన్నితప్పులు, లోట్లు ఉన్నంతమాత్రాన క్రొత్త ఆర్డినెన్సు జారీ చేయుటకు గవర్నరు జనరల్‌కు అధికారములేకపోదు. స్పెషల్ కోర్టులలో చెప్పిన శిక్షలు అమలు నందుండునని యూ. అని క్రి. ప్రా. కోడు క్రింద చెప్పినట్లే ఎంచరలెననియు 19 వ ఆర్డినెన్సు 8 (1) వ సెక్షను దెలుపుచున్నది. విచారణ గూడా ఆ శిక్షాస్మృతి క్రింద జరిగినట్లే ఎంచమనుచున్నది. మేము తెలిపినటుల అతని అధికారములకు ఆటంకము లేనిచో అతడట్టి నిబంధనలు చేయుట కంతయు అర్హుడై యున్నాడు.

అయితే ప్రత్యేకముగ చేయలేని కార్యమును పరోక్షముగ నతడు చెయ్యరాదని అంగీకరింతుము. ఫెడరల్ కోర్టువారు చెప్పిన చొప్పున 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సును సరి దిద్దుటకు, సవరించుటకుగూడా అతని కధికారమున్నదని అంగీకరించెదము. ఒక శాసనము క్రింద చెప్పిన శిక్షలు ఇంకొక శాసనము క్రింద చెప్పినట్లుగ పరిగణించుకొనమని చెప్పుటకు ఆయనకు పూర్తి అధికారము లున్నవని మా అభిప్రాయము. ఒక ఆర్డినెన్సులో లోపమున్న మాత్రమున విపరీత పరిస్థితులలో జారీచేయు ఆర్డినెన్సులపట్ల గవర్నరు జనరల్‌కు గల విశాలాధికారములు సంటుపడవు. విపరీత పరిస్థితి ఆత్యవసర పరిస్థితి ఏర్పడినదీ లేనిదీ నిర్ణయించి, ఆర్డినెన్సు చేయుటకు అతడే సర్వాధికారి. ఇప్పట అతని అధికారము ప్రశ్నింపదగినదికాదు.

అప్పీళ్ల సందర్భమున అప్పెలెటు కోర్టుల రివిజనల్ కోర్టుల పూర్తి అధికారముల కోర్టువారు నిర్వచించలేదు. స్పెషల్ కోర్టు, చట్టంక్రింద చెప్పిన శిక్షలు క్రి॥ ప్రా॥ చట్టం క్రింద చెప్పినట్లే యెంచుకొనమని ఆర్డినెన్సు చెప్పుచున్నది.

అటులగాక ఈ కేసులు జ్యూరీతోనే విచారించబడిన పనుకొందము. అప్పుడైనను ఒక్క సాక్ష్యాధారము నేగాక, లాపాయింటునుబట్టి గూడ అప్పీలును విచారించవలసియుండును. ఈ సందర్భములు సవరు కోర్టు పూర్తి అధికారములను నిర్వచించిన న్యాయస్థానముల అమూల్యకాలము వృథాలేదు. పైన తెలిపిన కారణములబట్ట 1943 సం॥పు 19-వ ఆర్డినెన్సు 8 (1), 8 (2) సెక్షను సక్రమమైనవియు, దానిని జారీచేయుటకు వైస్రాయికి అధికారము ఉన్నదనియు మేము నిర్ణయించుచున్నాము. 19-వ ఆర్డినెన్సు శాస్త్రీయమైనదే. అందువల్ల ఈ కేసులో పిటిషనరు రిట్ ఆఫ్ హేబియస్ కార్పస్ దరఖాస్తును, దీని ననుసరించి ఇతర దరఖాస్తులను గూడా కొట్టివేయుచున్నాము.

ఫెడరల్ కోర్టుకు అప్పీలు చేయుటకు న్యాయమూర్తులు అనుమతించిరి.

హైదరాబాదులో ఆహార అధికోత్పత్తి

ప్రభుత్వ మొసగుచున్న ప్రోత్సాహము

హైదరాబాదు, ఆగస్టు 8:—

హైదరాబాదు ప్రభుత్వంవారు ఆ రాష్ట్రంలో ఆహార అధికోత్పత్తికి యొసగుచున్న ప్రోత్సాహమును వివరించుచు ప్రభుత్వం ప్రచురణశాఖాధికారి ఇట్లు వ్రాయుచున్నారు:—

'ఎక్కువ ఆహారదినుసులను పండించుడు' అను ఉద్యమము తీవ్రముగ నడపించుటకై 58 వేల ఎకరములను సాగుచేయు 810 చెరువులను 12, 15, 000 రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వమువారు మరమ్మతు చేయించిరి. వర్షాశాలము పోయినతరువాత చెరువులు మరమ్మతుచేయుపని తిరిగి ప్రారంభింపబడును.

పత్తిపండించు రైతులకు బోరంగాబాదు, బీడ్, పర్భనీ, ఆదిలాబాద్, గుల్బర్గా, రాయచూరు, బిదర్ మున్నగు జిల్లాలలో ఎకరమునకు 2 రూపాయలు చొప్పున ద్రవ్య సహాయమిచ్చి ఆ భూములలో ఆహారదినుసులు పండించుటకు ప్రోత్సాహ మివ్వబడుచున్నది.

విత్తనాలు

1 లక్ష 50 వేల ఎకరములకు సరిపోవునట్లు మంచిరకము వరివిత్తనములు పంచిపెట్టబడినవి. ఆదేవిధముగ గోధుమలు, పప్పుదినుసులు, జొన్నలు మున్నగు దినుసులను పండించువారికై విత్తనములు పంచిపెట్టబడెను. దీనివల్ల 50 వేల ఎకరముల గోధుమలును, 70 వేల ఎకరముల పప్పు దినుసులును, 2,50,000 ఎకరముల జొన్నలును పండగలవు.

చెరువుల క్రిందను, కుంటల క్రిందను ఉన్న ఆయకట్టు నంతటిని పల్లపు పంట క్రిందకు తెచ్చుటకు ఇట్టి ఆజ్ఞలివ్వబడినవి. ఆయకట్టు క్రిందనున్న పూర్తిభూమికి సరిపోయినంత నీరు లేకపోయినచో ఆ భూములలో భారీఖ్ పంటగాని, రబ్బీపంటగాని పండించరలెననియు, అట్లుచేసిన పక్షమున రైతులకు ఖుష్కీధారాలు వేయవలెననియు ఆజ్ఞాపింపబడెను.

34 లక్షల గ్రాంటు

ఈ సంవత్సరము విత్తనములు ఎరువులు పంచిపెట్టుటకును, బావులు త్రవ్వించుటకును రైతులకు సహాయము చేయుటకై 34 లక్షల రూపాయలు మంజూరు చేయబడెను.

ఈ మొత్తము ఈ క్రింది విధముగ పంచిపెట్టబడును:—

1. ప్రశస్తమైన వరివిత్తనము పంచిపెట్టుటకై వడ్డీలేకుండ 9 లక్షలు మంజూరు చేయబడెను.

2. ఎఱువులుపేసి ఫలసాయమును హెచ్చించుటకై రైతులకు వేరుసెనగపిండిని ఎఱువుగా ఇచ్చుటకు వడ్డీలేకుండ 4 లక్షల రూపాయలు మంజూరు చేయబడెను.

3. వరిక్రింద భూమిని హెచ్చించుటకై క్రొత్తబావులను త్రవ్వుటకును పాతబావుల మరమ్మతు చేయుటకును 8 లక్షల రూపాయలు తక్కువ ఋణముల క్రింద ఇవ్వబడినవి.

4. గోధుమలు, జొన్నలు, పప్పుదినుసులు-వీటి ప్రశస్తమగు విత్తనములు పంచిపెట్టుటకొరకు తక్కువ పద్ధతిపై 17 లక్షల 20 వేల రూపాయలు ఖర్చుపెట్టబడెను.

100 కి 50 రూపాయలు చొ॥ ప్రాథమికపుల క్రింద లైట్ ఇరిగేషను పంటలకు మార్పు ఇవ్వబడును.

పన్నుల రివిజను

వ్యవసాయమునకు అనుకూలమైన సాగుగాని భూములు 8 ఏండ్లపాటు అసలుపన్ను (ధారా) లలో సగము రేట్లుపై రైతుల కివ్వబడెను. ఈ భూములలో ఆహారదినుసులు మాత్రమే పండించుట మరకు.

వ్యవసాయశాఖవారు సామ్రాజ్యవ్యవసాయ పరిశోధక సంఘమువారి సహకారముతో పప్పుదినుసులయొక్కయు, బియ్యం యొక్కయు మంచిరకములను పండించుటకు ప్రయత్నించుచున్నారు. మెట్టవ్యవసాయమునుగూర్చి పరిశోధనలు జరుగుచున్నవి.

జిల్లా మునసబుకు లంచమివ్వ ప్రయత్నము

తిరుపతి, ఆగస్టు 9:—

ఓరుగంటి వెంకటసుబ్బయ్య అనునతడు ఐ. పి. సి. 456, 162 సెక్షన్లక్రింద నేరము చేసినందులకు మొన్నటిదినము చంద్రగిరి సబ్ డివిషనల్ మేజిస్ట్రేటుయెదుట విచారణకు నేబడిరి.

ఇతడు తిరుపతి జిల్లామునసబుగారైన శ్రీ జి. కృష్ణమూర్తిగారికి లంచము యిచ్చుటకు ప్రయత్నించిరని ఆరోపణ. ఈ జిల్లా మునసబుకోర్టులో ఇతనికేసు ఒకటిజరుగుచున్నదట. మొన్నటిదినము జిల్లా మునసబుగారి సాక్ష్యం తీసికోబడెను.

చిత్తూరు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. వెంకట్రమణయ్యర్ గారు కేసును జరిపిరి. మదరాసు శ్రీ వి. రాజగోపాల అయ్యంగారు వెంకటసుబ్బయ్య తరపున వాదించిరి. మరల ఈకేసు 24 వ తేదికి వాయిదా వేయబడింది. (స్వ వి.)

కర్నూలు జిల్లాలో వర్షాభావము

పంటలు ఎండిపోవుచున్నవి

(మా విలేఖరుల వద్దనుండి)

కర్నూలు, ఆగస్టు 9:—

గత రెండుసంవత్సరములుగా వానలకై పరితపించుచున్న కర్నూలుజిల్లా ప్రజలకు ఈ సంవత్సరముకూడ వర్షములు వచ్చు చిహ్నములు అగపడుటలేదు. యిరవైరోజులకు పూర్వం వర్షము వచ్చినపుడు సకాలము మీరియున్నప్పటికిన్ని రైతులు విత్తనములు వేసిరి. నాటిమొదలు నేటి వరకు మేఘములు పైన పోవుచున్నవిగాని వర్షం చినుకు పడలేదు. కర్నూలు, పత్తికొండ, డోను, నందికొట్కూరు, మార్కాపురం, తాలూకాలలో యింతవరకు చినుకులు పడినట్లు వార్తలు లేవు. వేసిన విత్తనములకు మొలిచిన మొలకలు అప్పుడే అచ్చటచ్చట యెండిపోవ ప్రారంభించినవి. అధికారవార్తల ప్రకారము వర్షములు రావడము నకు యింకను కాలమున్నదనియు, పైరులన్నియు బాగుగా నున్నవని తెలుపుచున్నప్పటికిన్ని నిజముగా పరిస్థితులు మాత్రము దీనికి సత్యమారముగా నున్నది.

రాయలసీమ క్షామనిధి

చిత్తూరుజిల్లాకు ప్రత్యేకింపబడిన మొత్తాలు

మదనపల్లి, ఆగస్టు 8:—

రాయలసీమ క్షామనివారణనిధికి వసూలు కాబడిన మొత్తములో ఆంధ్రమహాసభ వర్కింగ్ కమిటీవారు చిత్తూరుజిల్లాకు 8000 రూపాయలు ప్రత్యేకించినారని తెలిసినది. బద్దరు ఉత్పత్తిచేయుటకు 4000 రూపాయలున్ను బీదలకు వస్త్రములు పంచిపెట్టడానికి 2000 రూపాయలున్ను ప్రత్యేకింపబడినది. ఈ జిల్లాలో క్షామనివారణ పనులను పరిశీలించడానికి శ్రీయుతులు రామకృష్ణారెడ్డిగారిని నామినేట్ చేసినారని తెలిసినది.

క్షామనివారణనిధికి 500 రూపాయలు వసూలుచేయు ఉద్దేశ్యముతో, మదనపల్లి విద్యార్థులు ప్రభాత్ టాకీసులో ఒకసినిమా ప్రదర్శనం ఏర్పాటుచేసి టిక్కెట్లను విక్రయిస్తున్నారు.

తిరుపతి పురపాలకసంఘ పరిపాలన నివేదికపై కలెక్టరు రిమార్కు

తిరుపతి ఆగస్టు 9:—

చిత్తూరుజిల్లాకలెక్టరుగారు తిరుపతి పురపాలకసంఘ పరిపాలన నివేదికను విమర్శిస్తు తిరుపతి పురపాలకసంఘ సభ్యులలో ఐకమత్యము లేకున్నదనియు వీరు పరిపాలనలో యెంత మాత్రము తోడ్పడుట లేదనియు, రోడ్లు చక్కగా లేవనియు వాటిని అభివృద్ధి చేయవలెననియు అభిప్రాయం తెలిపిరి.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

నూళ్లూరుపేట

ఆగస్టు 7:—అనకాపల్లి తాలూకాకు చెందిన గంధం అచ్చయ్యమ్మ, సూరకాసుల పాపయ్యమ్మ అను ఇద్దరు స్త్రీలు నూళ్లూరుపేటకువచ్చి రూ. 740-9-9 లను చిల్లరనాణెములుగా చేర్చిపెట్టినందులకుగాను నూళ్లూరుపేట పోలీసువారు వారిద్దరిని దేశరక్షణచట్టం క్రింద అరెస్టుచేసి జామీను మీద వదలిపెట్టిరి.

వుయ్యూరు

ఆగస్టు 7:—వుయ్యూరు ఫిర్కా రిసిన్యూ ఇన్‌స్పెక్టరుగారను యం. డి. సంజీవరావుగారును, వుయ్యూరు స్పెక్షల్ నీటి యిలాకా ఏరక్టరుగారను ఏ. లక్ష్మయ్యనాయుడుగారును వుయ్యూరు నుండి ట్రాన్సఫరు చేయబడినందున గురజాడ రామచంద్రయ్య పంతులుగారు వుయ్యూరు ట్రావిలర్సు బంగాళాలో నిన్నటిదినం వీరికువురకు అల్పాహారం యింపొసగినారు.

మదనపల్లి

ఆగస్టు 8:—రవీంద్రనాథ టాగూరిగారి ద్వితీయ మృతసాంవత్సరికమును నిన్నటి దినము ప్రా. సి. యస్. త్రిలోకికర్‌గారి బంగళాలో టాగూరు సంఘమువారు జరిపిరి. శ్రీ యం. కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించిరి. శ్రీమతి కజిన్సుసతిగారు సభ్యసంచిరి.

తిరుపతి

ఆగస్టు 8:— తిరుపతి సంస్కృత కళాశాల పాతవిద్యార్థి సంఘమునకు శ్రీ సి. రాఘవాచార్యులు అధ్యక్షులుగాను, శ్రీ సుదర్శనాచార్యులు కార్యదర్శిగాను, శ్రీ గోపాలకృష్ణమూచారి కోశాధికారిగాను ఎన్నుకొనబడిరి.

వెంట్రప్రగడ

ఆగస్టు 7:—ఆగస్టు 1 వ తేదిన వెంట్రప్రగడ గ్రామస్థులు రాయలసీమ క్షామనిధికి 4 బస్తాలధాన్యం 1½ బస్తాల బియ్యం, రూ 30/- నుష్టులు, 25 రూపాయలు రొక్కం వసూలుచేసిరి.

మదరాసు రేడియో

(12-8-1943 గురువారం)

(వి. యం. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 యం. యస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు)

మ. 1-0 యం. యస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు) 1-40 రికార్డులు. 2-5 ముఖపీణ 2-10 ఏ. వి. శారదాంబాళ్ 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తమిళమునప్రసారం 5-0 రికార్డులు. 5-30 టి., ఎ. వెంకట్రామయ్యరు 6-15 రికార్డులు. 7-0 తమిళమున వార్తానాటకం. 7-10 ఏ. వి. శారదాంబాళ్ 7-45 తెలుగునవను కవితలో యస్. సుందరాచారి ప్రసంగం. 8-0 టి. జ్ఞానాంబాళ్ 8-45 టి. ఏ. వెంకట్రామయ్యరు 9-45 గ్రంథవిమర్శ. 10-0 నుండి 10-30 టి జ్ఞానాంబాళ్.

(48.78 మీ) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) మ. 1-0 నుండి 2-0. మదరాసు 1 లో వలె. 2-0 ముఖపీణ. 2-5 తెలుగులో వార్తలు. 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె.

సా. 4-30 నుండి 6-0 మదరాసు 1 లో వలె. 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 ఏ. వి. శారదాంబాళ్ 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 11:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్స్ కోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	82-12-0 88-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్	166-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	15-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండీ 500 పౌనులు గలది 1-వ రకం	195-0-0

చక్కెర

కాన్పూరు	43-15-8 46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 1:— 11-0 గం.

పవరను 1-కి	(టోకు ధర)	53-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	53-8-0
పెట్లా బంగారు	(తులం)	74-8-0
గోల్డు మూసా తులము 1-కి		73-12-0
సీసు వెండి తులము 100-కి	(రేటు)	109-0-0
వెండి తులం 1-కి		1-1 9

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, ఆగస్టు 11:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	34-8-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ) స్టాకులేదు
(150 నెం. 1) జోడి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
సుగుణమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-12-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	12-0-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	21-0-0
80 నెం (5 పౌనులు)	28-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	17-12-0
40 నెం కామధేను (10 పౌ)	23-6-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	23-8-0
60 నెం కొత్తారి	22-8-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	31-0-0
100 నెం. పయనీరు	,, స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	52-0-0
28 నెం (10 పౌ)	19-0-0
30 నెం ,,	19-8-0
32 నెం ,,	20-4-0

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నవెంబరునెలలో రాయలసీమ పర్యటనముగావింతురు.

క్షయరోగ సంజీవిని

భారత ఆయుర్వేదఫార్మసి, ధర్మవరము (అనంతపురంజిల్లా)

నిరాశకు చోటులేదు . అన్ని క్షయములను మాన్పును

నూటికి నూరుపాళ్లు గుణమిచ్చునది. బంగారు భస్మములు వీనివలనునవి చేరినయౌషధము 10 దినాలకు రు. 25 లు 20 దినాలకు రు. 45; 30 దినాలకు రు. 65 లు 40 దినాలకు రు. 80 లు. అర్డరుతో 1/4 అడ్వాన్సు పంపవలెను. ఔషధముపోపాలు వివరములు తెల్పబడును.

భిషక్శిరోమణి షేక్ ముస్తఫా వలీసాహెబ్.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/- పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త:-డాక్టరు బి. యల్. నారాయణరావు. ఆంధ్రభాషలో వెలువడిన ప్రథమ పశువైద్య గ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలే గాక ఆయుర్వేద, అల్లోపతి, చికిత్సలును తెలుపబడినవి. ఇయ్యది హోమోపతి మెడికల్ కాలేజి వారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్, చోడవరం. S. O. కింతాడఖోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పబ్లిషర్ ప్రెస్, రాజమండ్రి.





సరియగు మార్గమున పండ్లను, నోటిని శుభ్రపరుచు కొనకుండుటకు కారణము లేదు!

మీయొక్క నోటిని పండ్లను తోముటకు ఇది సరియగు మార్గము

కూడదు: పండ్లపై గీరలు పడునట్టిగాని దారుగా ప్యాక్ చేయని చూర్ణములనుగాని నువాసనలేని వస్తువులనుగాని ఉపయోగించ కూడదు. ఇందులో ఏ ఒకటియైనను హాని గలిగించును.

ఖర్చు అధికము కాదు

డబ్బు అధికముగా ఖర్చుచేయక గిబ్స్ డెంటిఫ్రిస్ వాడవచ్చును. 500 సారులు నోటిని పండ్లను శుభ్రపరచగల గిబ్స్ డెంటిఫ్రిస్ అందమైన పెట్టెలో యున్నది. ప్రతి దినము గిబ్స్ డెంటిఫ్రిస్ ఉపయోగింపుము నెలకు మీకు ఒక అణా మాత్రమే ఖర్చు.

దుంపదిద: క్రిమి నాశనశక్తి గల గిబ్స్ డెంటిఫ్రిస్ మిక్కిలి శ్రేష్ఠము. అది మృదువుగా శుభ్రపరచును. ఆరోగ్యశాస్త్రము ననుసరించి పెట్టెలో ప్యాక్ చేయబడి యున్నది. గిబ్స్ డెంటిఫ్రిస్ పండ్లను తెల్లగాను, ఆరోగ్యముగాను వుంచును.

Gibbs Dentifrice

D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

ఇటలీ జర్మనీల మధ్య సంభాషణలు

ఇంకా సాగుచున్నవని జర్మనురేడియో ప్రకటన

లండను, ఆగస్టు 10:—

ఇటలీతో సంభాషణలు సాగుచున్నవని బర్లినులో గల అధికారవర్గాలవారు ప్రకటించినట్లు జర్మనురేడియో చెప్పెను. ఇటలీతో జర్మనీయొక్క స్నేహసంబంధమైన ఒడంబడికలో యిటీవల యెట్టిమార్పు కలుగలేదని ప్రసారకుడు తెలిపెను.

జర్మనునగరాల ఖాళీ

బాంబుదెబ్బలకు గురియగుచున్న జర్మనీ పశ్చిమమునను పశ్చిమోత్తరమునను గల ప్రాంతాలనుండి సుమారు 40 లక్షలజనులు తమ పట్టణాలు ఖాళీచేసి పోవుచున్నట్లు స్టాక్‌హోమునుండి తటస్థవర్గాలవార్త అందినది. ఇంకా అనేక లక్షలజనులు తమ ఊళ్లు వదిలి వెళ్లనిద్ధంగా నున్నారు.

గెస్టాపో కార్యాలయం మార్పు

జర్మనీ రహస్యపోలీసుదళమగు గెస్టాపో ప్రధాన కార్యాలయం బర్లిను నుండిప్రేగుకు మార్చబడెనని పోలిషు టెలిగ్రాఫ్ ఏజెన్సీకి స్టాక్‌హోమునుండి వార్త అందినది. బర్లినులోని అనేక కేంద్ర కార్యాలయాలుకూడా క్రాకోకును పాజ్నానకును మార్చబడ్డవనికూడా వార్త తెలుపుచున్నది.

మిలానుఖాళీచేయుమని ఉత్తరువు

యుద్ధానికి సంబంధించిన ముఖ్యమైన పనులలో లేని నివిలియనులందరు ఊరువదిలి పోవాలని మిలాను అధికారులు ఉత్తరువు చేసియున్నట్లు ఆల్జియర్సురేడియో సమాచారం దెలిపెను.

ప్రజలలో అశాంతి

ఇటీవల వారాంతమున మిలానుపై ఆర్. ఏ. యఫ్. దాడి జరిగిన మీదట శాంతిశాలలనే ప్రదర్శనాలు మరింత ఎక్కువై వాటిని అణచుటకు పోలీసులకు కూడా సాధ్యంకాక పోయెనని స్విస్ సరిహద్దునుండి అందినవార్తవల్ల తెలుస్తున్నది. సైనికులుకూడా శాంతికోరుచూ ఆ ప్రదర్శనాలలో పాల్గొనిరి. శాంతి చేకూరకపోతే విప్లవం వాటిల్లునని చెదరించిరి. ఇటలీ లొంగిపోగలదని ఒక ఉన్నతాధికారి జలిపినమీదట ప్రజలు శాంతించిరి.

స్విజర్లాండులో గోరింగు

జ్యూరిక్, ఆగస్టు 10:—

పీల్డుమార్షలు గోరింగుగారు తతిని పతియు బిడ్డయు, యిపుడు కాన్‌స్టన్సు తటాకం దక్షిణ తీరమున ఓహీనింగెన్ సమీపములో స్కాలాస్ కార్యాలయందు యున్నట్లు బాగా తెలిసిన వర్గాలనుండి సమాచారం తెలుస్తున్నది.

(2-వ పేజి తరువాయి)

ధాన్యం రవాణానిమయమై ఏర్పరుపబడిన నిర్బంధములే ఈ స్థితికి కారణమని కొన్నిరాష్ట్రాలవారు ఆక్షేపించుచున్నారు. ఈ నిర్బంధము లింకను కఠినముగ నుండవలెనని యు అంతవరకు పరిస్థితులీవిధమునసే యుండునని మరికొన్ని రాష్ట్రాలవారు వాదించుచున్నారు.

కాని నిజమేమనిన 1941-42 సంవత్సరపు ఉత్పత్తితో 1942-43 సంవత్సరం ఉత్పత్తి పోల్చి చూచినవరిపంట 10 లక్షల టన్నులు అతక్కువగనున్నది. గోధుమలపంట 10 లక్షల టన్నులు జొన్నలు మున్నగు ధాన్యాలపంట 40 లక్షల టన్నులు అధికముగనున్నది.

విదేశాలనుండి ధాన్యందిగుమతులు

విదేశాలనుండి ధాన్యం దిగుమతిచేయు విషయమై ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారు. కాని సరకును పంపుటకు విదేశాలవారు సంసిద్ధత ప్రకటించినను రవాణా ఇబ్బందులవల్ల సరకు భారతదేశం చేరుటకు కనీసం రెండు మూడు నెలలైనను పట్టును. కావున భవిష్యత్తుకు ఈ సూచన లాభకరముగనున్నను ప్రస్తుతము ఏర్పడిన ఇబ్బందులను తొలగించుటకు ఉపయోగపడదు.

ఇండియాప్రభుత్వ విధానము

ఇండియా ప్రభుత్వమువారు ఆహార సమస్య విషయమై సమగ్రమగు విధానాన్ని నిర్ణయించుకొనిన పిమ్మటనే వివరాలు తెలుపుటకు వీలుండును. ముందుగ వివరములు తెలిపిన కొంత మంది వర్తకులు ఎక్కువ లాభములు పొందుటకు ప్రయత్నించెదరు. కావున ప్రస్తుతము ఇండియా ప్రభుత్వమువారు ఉద్దేశాలను తెలుపుట వుచితముకాదని సూచించుచున్నాను. కాని ప్రభుత్వంవారు అన్ని విషయములగురించి శ్రద్ధతో ఆలోచించుచున్నారనియు, శక్తివంచనలేక సమస్యను చక్కపరుపప్రయత్నించెదరనియు సభవారికి వాగ్దానమొసగుచున్నాను.

రేషనింగు విధానము

రేషనింగు విషయమై కొంత చెప్పవలసియున్నది. ఇంగ్లాండులో రేషనింగు అమలుపుటకు 1936 వ సంవత్సరములోనే అన్ని ఏర్పాటులు పూర్తిచేయబడెను. కాని 1940 సంవత్సరం జనవరిలో గాని రేషనింగు విధానాన్ని అమలునందుంచ వీలులేకపోయెను. రేషనింగువిధానాన్ని అమలులోనికి తెచ్చుటకుపూర్వం విషయం సభ్యులు మరువకూడదు. రేషనింగు ప్రారంభించుటకుముందు సప్లయిలసమస్యను పూర్తిగ పరిష్కరించవలసియుండును.

వంగరాష్ట్రాన్ని తెలుపప్రదేశంగ ప్రకటించి ఆహారధాన్యాలను ఎందులకు పంచిపెట్టకూడదని కొంతమంది సభ్యులు ప్రశ్నించిరి. ఫామినుకోడు అమలునందుంచు విషయమై నాకు కొంత అనుభవమున్నది. ఇది అంతసులభమయినదని కాదని చెప్పగలను.

నవాబు లికయతు అలిఖానుగారు:—దేశరక్షణ శాఖవారివద్దనున్న ఆహారధాన్యాల నిలవలో కొంతభాగాన్ని ప్రజల గుస్థితిని తొలగింప ఎందులకు వినియోగింపరాదు.

ప్రభుత్వసభ్యుడు:—ప్రజల ఉపయోగార్థమై దేశరక్షణశాఖవారు తమవద్దనున్న గోధుమలు ఇతరధాన్యాల నిలవలను ఎన్నియోపర్యాయములు బదులుగ ఇచ్చియున్నారు. ఈ సహాయానికి వారికి కృతజ్ఞత తెలుపవలసియున్నది.

చెనర్జీగారు:—ఈ సభలో ఒక సభ్యునివద్ద గోధుమల నిలవయున్నది. దానిని కొను విషయమై ప్రభుత్వమువారు ఆలోచించెదరా!

ప్రభుత్వ సభ్యుడు:—ఎంతనిలవ యున్నది. దానిధరఎంతో తెలిసినగాని ఈ విషయమై జవాబుచెప్పుటకు వీలుండదు.

చెనర్జీగారు:— $2\frac{1}{2}$ లక్షల బస్తాల బియ్యం అమ్ముటకు సిద్ధముగ నున్నట్లు బియ్యం వర్తకుల సంఘంవారు తెలిపిన విషయాన్ని ప్రభుత్వంవారు ఆలోచించినారా?

ప్రభుత్వ సభ్యుడు:— ప్రభుత్వమునకు ఇట్టి సూచన లెన్నోవచ్చినవి. వాటిని బట్టియే ధాన్యంలోటు ఏర్పడిన రాష్ట్రాలు ఇతరరాష్ట్రాలలోని వర్తకులతో రాయబారములు జరుపుకొని సప్లయిలు తెప్పించుకొనుట ఉచితమని ఇండియా ప్రభుత్వమువారు అభిప్రాయపడిరి. ప్రస్తుతం వంగరాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పంజాబుప్రభుత్వంతో ధాన్యం సప్లయివిషయమై రాయబారాలు సలుపుచున్నాడు. ఇండియాప్రభుత్వమువారు తగు రవాణాసౌకర్యాలు కలుగజేయుదురు. కాని ఈ సందర్భమున ఒక్కవిషయమును గమనింపవలెను. బొంబాయి మద్రాసు తదితర రాష్ట్రాలవారందరు పంజాబుకువెళ్లి అచ్చటనుండి ధాన్యం తెప్పించుకొనుటకు ప్రయత్నించిన పరిస్థితులు తారుమారగును. కావున ఈ విషయాలలో కొంతజాగ్రతతో మెలగుట అవసరము.

ఇంతటితో ఆహారసమస్యగూర్చి అసెంబ్లీలో చర్చ ముగిసెను. సభ రేపటివరకు వాయిదావేయబడెను. రేపటిదినం యుద్ధస్థితి గురించి రహస్యసమావేశం జరుగును.

కత్తాలో చేసినట్లు సరకును బయటికి తెచ్చుటకు ప్రయత్నించుట (3) నేరస్థులను దండించుటకు యిదివరకుకంటె తీవ్రచర్యలైకొనుట. (4) కలిసిరాని రాష్ట్రీయ ప్రభుత్వములపై నిదివరకుకంటె తీవ్రచర్యలైకొనుట.

దేశంలో నిర్బంధ చర్యలు

బొంబాయిలో బాంబు వ్రేలుడు

ఢిల్లీ, ఆగస్టు 10:—

జూలైనెల 22 వ తేదీ మొదలు నిన్నటివరకు నాగపూరులో 56 మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఈవారి వక్కరిని అరెస్టుచేశారు నిన్నను మొన్నను అరెస్టుచేయబడినవారిలో 10 మంది బాలురకు యీవారి వార్నింగుయిచ్చి వదిలేశారు.

బొంబాయిలో బాంబువ్రేలుడు

బొంబాయిలో మహారబు వాడీలో పోలీసు స్టేషను ఆవరణలో యీవారి పొద్దున్న 11-30 గంటలకు అకస్మాత్తుగా మిక్కిలి పెద్దధ్వని బయలుదేరింది. దానిని పోతున్న వాడొకడు ఒకనాటుబాంబును విసిరేశాడు. అది పేలింది, అని తెలిసింది.

కలకత్తాలో అరెస్టులు

కలకత్తాలో ధర్మశాలల వీధిలో పోలీసువారు నిన్నను కొందరిని అరెస్టుచేశారు. వారివద్ద నిషిద్ధకరపత్రాలున్నాయని వారిమీద ప్రధానరాజధాని మేజిస్ట్రేటు కోర్టులో యీవారి ఫిర్యాదు చేశారు. వారినందరిని జెయిలులో రిమాండులో వుంచవలసిందని మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు.

ఇళ్లసోదాలు

బెంగాలులో బుర్దాట్టులో నిన్న పోలీసువారు 11 ఇళ్లను సోదాచేశారు 11 మందిని డి. ర. చట్టం 129 సెక్షను కింద అరెస్టుచేశారు. వీరినందరిని పోలీసువారు దినాజపూరుకు తీసుకొనివెళ్లారు.

వార్తా

నిన్న వార్తాలో గడబిడలేవీ జరుగలేదు. నిన్న పగలూ రాత్రి కూడా పోలీసువారు వీధులలో గస్తీ తిరుగుతూనే వున్నారు.

మీరటులో అరెస్టులు

మీరటులో నిన్నను పూరేగింపు జరిగినందుకు ఆయిదుగురిని అరెస్టుచేశారు. గోడల మీద పోస్టరులు నతికిస్తుండగా నిన్న రాత్రి యిద్దరిని అరెస్టుచేశారు. ఈ జిల్లాలో యెక్కడకూడా గడబిడలు జరుగలేదని వార్తలు వచ్చాయి.

బెంగుళూరులో అరెస్టుల వార్షికదినం

బెంగుళూరు, ఆగస్టు 10:—

నిన్న ఉదయమున బెంగుళూరులో అన్ని కళాశాలల విద్యార్థులతోను కూడిన ఒకసభ జరిగింది. గాంధీజీని భారత కాంగ్రెసు నాయకులను వెంటనే విడుదలచేయవలెను, అనే తీర్మానం సభలో ఆమోదింపబడెను. నిన్నను చాలామంది విద్యార్థులు కళాశాలకు వెళ్లలేదు.

మద్రాసులో శిక్షలు

మదరాసు, ఆగస్టు 10:—

చాకలిపేట వాస్తవ్యురాలు శ్రీమతి దేవకి అమ్మ (17) కాంగ్రెసు నాయకుల అరెస్టు వార్షికదినమగు ఆగస్టు 9 వ తేదీ ఉదయం 11-30 గంటలకు ఆదియప్ప నాయకునివీధి గిడ్డంగివీధి కలియుచోట నిలిచి ఆక్షేపణీయమగు తమిళ కరపత్రాలు పంచిపెట్టెరాదు మనకైదేశరక్షణ నిబంధనలకింద మూడోరాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారిచే విచారించబడి ఏడాది విడిఖైదువిధింపబడెను.

తన చంటిబిడ్డను చేతుల్లో నుంచుకొని యుండిన ఆస్త్రీ తన నేరమును ఒప్పుకొనెను.

విద్యార్థికి ఆరునెలలు శిక్ష

నిన్న ట్రిప్లికేను హిందూ హైస్కూలు ఎదుటనిలిచి విద్యార్థులను బడికి వెళ్లవద్దని చెప్పుతూ ఉద్యోగవాక్యాలు పలికిన నేరమునకును పోలీసు కమిషనరు ఉత్తరవు అతిక్రమించి ఊరేగింపులో వెళ్లిన నేరమునకును హిందూ హైస్కూలు ఆరవ ఫారము విద్యార్థి శ్రీ కే. యస్. శర్మ అను బాలునికి మూడో రాజధాని మేజిస్ట్రేటు ఆరు నెలల విడిఖైదు విధించి (బి) తరగతి నొసగెను.

కలకత్తాలో బాంబువ్రేలుడు

కలకత్తా, ఆగస్టు 11:—

కలకత్తాలో సీల్దాఅనే పేటలో రైలుస్టేషనుకు దగ్గరగావున్న వకసినీమా హాలులో నిన్నరాత్రి $9\frac{1}{2}$ గంటలప్పుడు సాయంకాలపు ప్రదర్శనం జరుగుసమేవుంది బయట నుంచి వకడు వక నాటుబాంబును లోపలికి గిరాటుపెట్టాడు. అది పేలినది. మిక్కిలి గొప్పధ్వని బయలుదేరింది. ఎవరికీ గాయాలుతగలలేదు. వెంటనే పోలీసువారిక్కడికి వచ్చారుగాని యింకా యెవరినీ అరెస్టు చెయ్యలేదు.

కృష్ణాపోలీసు

ప్రభుత్వానికి ఫిర్యాదు

మదరాసు, ఆగస్టు 11:—

బెజవాడ మునిసిపలు సంఘాధ్యక్షులగు రా॥ పా॥ డి. గోవిందరాజులునాయుడు, ఉపాధ్యక్షులు ఎం. నారాయణ శర్మగారు అడ్వకేటు, ఎ. నిజలింగరావుగార్లు మదరాసు ప్రభుత్వప్రధానకార్యదర్శి జి. డబ్ల్యు. ప్రిస్టలీగారిని సందర్శించి కృష్ణాజిల్లాలో పోలీసు ఉద్యోగుల ప్రవర్తనగూర్చి కొన్నిఫిర్యాదులు తెల్పుచు, విన్నపము కాఖలుచేశారు. పోలీసువారి ప్రవర్తనగూర్చి బెజవాడ పబ్లిక్ జనులు మేజిస్ట్రేటులు అప్పుడప్పుడు పరిశీలించియున్నారు. కొన్ని కేసులలో గాయపరిచిన రిమాండ్లను ఉపసంహరించి, ప్రభుత్వంవారిని దర్యాప్తుచేయుగోరిరి.

లండనులో గాంధిజీ నిర్బంధ వార్షికసభలు

లండను, ఆగస్టు 10:—

గాంధిజీ అరెస్టు వార్షికదినము నిమిత్తము నిన్న లండనులో కూడా సభలు జరిగాయి. ఇండియా గవర్నరు జనరలుగా లినులిత్గోప్రభువు జరిపిన పరిపాలనమును నిరసిస్తూ చాలామంది సభలలో వుపన్యసించారు. రాజకీయనాయకుల నందరిని వెంటనే వదలవలెను. వెంటనే యిండియాలో జాతీయ ప్రభుత్వమును యేర్పరచవలెను. అని కోరుతు పలువురు మాటలాడారు.

స్వరాజ్యహక్కునువారి ఏర్పాటు ప్రకారం నిన్నరాత్రి హోల్బర్నులో హాలులో జరిగిన సభకు చాలామంది ఆంగ్లేయులుకూడా వచ్చారు. రాజకీయ ఖైదీలనందరిని వెంటనే వదలవలెను. ఇండియా స్వతంత్రదేశమని బ్రిటను దొరతనమువారు వెంటనే ప్రకటించవలెనని కోరుతు, సభలో హిందువులు, ముస్లిములు, సిక్కులు, పార్సీలు మొదలైన అన్నిమతాలవారున్ను కూడా వుపన్యాసాలు నిచ్చారు. ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యము లభించనిదెయెడల ప్రజాప్రభుత్వ విధానము యేర్పడి జాకూడా శాంతి ఏర్పడదు, అని డాక్టరు గంగూలీగారన్నారు.

గాంధీజీ జవహర్‌లాలు నెహ్రూగారు మొదలైన కాంగ్రెసునాయకులను చెరసాలలలో వుంచడము మిక్కిలి హానికరమైన పద్ధతి అని శంకరమిత్రగారన్నారు.

ఇండియా స్వాతంత్ర్య ప్రచారకసంఘం వారు పార్కులలో సభలను జరిపారు. చెరసాలలలో వున్న నాయకులను ప్రశంసిస్తూ ఆ సభలలో పలువురు మాట్లాడారు.

కాంగ్రెసు నాయకుల నందరిని వెంటనే వదలవలెనని కోరుతూ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అన్ని ముఖ్య నగరాలలోను ఊరేగింపులు సభలు మొదలైనవాటిని జరిపిరని తంతివార్తలు వచ్చాయి.

బెజవాడలో అరెస్టులు

బెజవాడ, ఆగస్టు 9:—

బెజవాడ కాపురస్తులు సీతారాజు సుబ్బారావుగారిని పోలీసువారు అరెస్టు చేసిరి.

నరసారావుపేటలో కమ్యూనిస్టుల అరెస్టు

నరసారావుపేట, ఆగస్టు 9:—

శ్రీ గిరిరాజు సత్యనారాయణయును, కె నరసింగరావును వీరి భార్యను, మహాంశాళి బాలసుబ్రహ్మణ్యాను, వీరి భార్యాను, మరికొందరు యిరువురు కమ్యూనిస్టులను పోలీసువారు నిన్నటిదినం హిందూదేశరక్షణచట్టముక్రింద అరెస్టుజేసి స్థానిక సబ్‌జైయిలునందుంచిరి.

కేశవతలవడే విడుదల

బొంబాయిప్రభుత్వం ఉత్తరువు

బొంబాయి, ఆగస్టు 11:—

బొంబాయి ప్రభుత్వంవారిచే డి పెన్స్ చట్టంక్రింద నిర్బంధింపబడిన కేశవతలవడే గారిని ఎట్టిమరతులు లేకుండ విడుదలచేయుచు బొంబయిప్రభుత్వంవారు ఉత్తరువులు ప్రకటించిరి. వీరికేసును మరికొంతమంది కేసులను ప్రభుత్వంవారు పునఃపరిశీలించి వీరిని మరికొందరిని విడుదలచేయుచు ఉత్తరువులను ప్రకటించిరి.

వీరి విషయమై బొంబాయి హైకోర్టులో దాఖలుచేయబడిన హెబియసుకార్పసు పిటిషనుపై ఫెడరలుకోర్టులో జరిగిన అప్పీలు నందు డిఫెన్సుచట్టం 26-వ నిబంధన క్రమవిరుద్ధమని ఫెడరలుకోర్టువారు నిర్ణయ మొసగియుండిరి.

పంజాబు రాజకీయ ఖైదీల విడుదల

లాహోరు, ఆగస్టు 11:—

పంజాబులో సౌమ్యపరిస్థితి లేర్పడియుండుటచే కడచిన సంవత్సరం నిర్బంధింపబడిన కాంగ్రెసువారిలో ఎవరెవరిని ప్రజాశాంతికి భంగము ఏర్పడని విధంగ విడుదల చేయవచ్చునో సిఫారసులు పంపవలెనని జిల్లా మాజిస్ట్రేటులకు పంజాబు ప్రభుత్వము వారు సర్కులర్లు పంపినట్లు తెలియుచున్నది.

కల్లూరు సుబ్బారావుగారి పెరోలు మంగింపు

హిందూపూరు, ఆగస్టు 9:—

అనంతపురంజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ కల్లూరు సుబ్బరావుగారిని 12 వారముల పెరోలుపై విడుదలచేసియుండిరి. ఆ పెరోలుకాలము ముగియకమునుపే మరలిరావలసిందిగా ప్రభుత్వమువారినుండి వీరికి ఉత్తరువులు వచ్చినందున, శ్రీ సుబ్బరావుగారు నిన్నటిరోజు అమరావతికి ప్రయాణమైరి. వీరిని స్టేషనువద్ద పురప్రముఖులును, వీరిమిత్రులును, తదితరులును సాగనంపిరి.

బెంగాలులో వరదలు

కలకత్తా, ఆగస్టు 10:—

బెంగాలులో మిదునాపూరు జిల్లాలో సువర్ణరేఖనదికిన్నీ కాళీఘాటునదికిన్నీ వరదవచ్చిందని తెలిసింది. ప్రాణనష్టం కలిగినట్లు తెలియలేదు. వరదలవలన నష్టపడినవారికి సహాయం చేసేందుకు సంఘాలను ప్రభుత్వంవారు యేర్పరుస్తారు.

హజీయాత్ర నిషేధము

ఢిల్లీ, ఆగస్టు 10:—

ఇండియానుంచి ముస్లిములు స్టీమరులమీద హజీయాత్రకు వెళ్లడానికి ఎటువంటి నిర్బంధము కూడ అనుమతి యివ్వడానికి వీలులేదని యిండియా ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఆంధ్రా వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్సు - బెజవాడ.

ప్రొప్రయిటరు: శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు, బి. ఏ.

చౌకరకము నూనెలనుండి అనేక ఖరీదుగల వస్తువులను తయారుచేయించుటకు శ్రీ రెడ్డిగారు యీ ఫ్యాక్టరీని నిర్మించుచున్నారు. ఇచట వనస్పతి నూనెలను ముఖ్యముగా వేరుశనగనూనె శుభ్రము చేయుట, వాసన పోగొట్టుట, హైడ్రోజనేట్ చేయుట వగైరా పనులు జరుగును.



దీనిలో ముఖ్యవిషయ మేమనగా, ఈ ఫ్యాక్టరీలో నెలకొల్పబడవలసిన యంత్రసామగ్రినంతయు శ్రీ రెడ్డిగారు తమ స్వంత ఆంధ్రా ఇంజనీరింగు కంపెనీలోనే తయారుచేయించినారు. అందువల్ల విదేశములనుండి మెషినరీని తెప్పించవలసిన అవసరము కలుగదు.

పై కంపెనీకొరకు బెజవాడలో నిర్మింపబడుచున్న బ్రహ్మాండమయిన ఫ్యాక్టరీ భవనములు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.